# భారత శక్తి ®

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:51 హైదరాబాద్, 7-8-2025 , గురువారం పేజీలు: 12 వెల: 1.00


## ప్రముఖ గైనకాలజిస్ట్ లెటర్‌హెడ్‌లు వాడిన నమ్రత

హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. సికింద్రాబాద్‌కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ లెటర్‌హెడ్‌లను వాడి నమ్రత పలువురికి ఇంజక్షన్లు, మందులు ఇచ్చినట్లు వెల్లడైంది. తన పేరుతో ఉన్న లెటర్ హెడ్ చూసి గైనకాలజిస్ట్ ఆశ్చర్యానికి గురయ్యారు. నమ్రతపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఇప్పటికే పోలీసులు నమ్రత సహా పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## నేటి భారతం...

కుదిరితే పరిగెత్తు%ొ% లేకపోతే నడువు
అదీ చేతకాకపోతే పాకుతూ పో .
అంతేకాని..
ఒకే చోట అలా కదలకుండా ఉండిపోకు

అందుకే నువ్వు పడుకునే పరుపు
నిన్ను చీదరించుకోకముందే
నీలోని బద్ధకాన్ని వదిలేయ్

నీకెదురైన కష్టాలను తలచుకుంటూ
కన్నీళ్లు కారిస్తే ఏమి లాభం ఉండదు..
కష్టాలను ఎదిరించి పోరాడు..
చెమట చుక్కను చిందించు..
అప్పుడే నువ్వొక కొత్త చరిత్రను
రాయగలవని తెలుసుకో

– మహా కవి శ్రీ శ్రీ



# పోలీసు అన్నల్లో మార్పు వస్తుందా..?

## ( ప్రజలకు భరోసా ఇచ్చే పోలీసు వ్యవస్థ భయాందోళనలను కల్గిస్తోంది..! )

- కొంతమంది పోలీసుల ప్రవర్తన అందరికీ మచ్చ తెస్తోంది..
- పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటే సామాన్యులకు ధైర్యం సరిపోవడం లేదు..
- రక్షణ కోసం వెళ్తే దౌర్జన్యం.. దుర్మార్గం ఎదురవుతోంది..!
- పోలీస్ అనే పదం కనిపిస్తే చాలు ఒళ్ళంతా చమటలు పడుతుంటాయి..
- పోలీసులు కఠిన శిక్షణ తీసుకునేది సామాన్యులను భయపెట్టడానికా..?
- ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు పెట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి..
- డబ్బు, పలుకుబడి, రాజకీయాలు ఈ మూడే పోలీసు వ్యవస్థను మేనేజ్ చేస్తున్నాయి..
- ఫ్రెండ్లీ పోలీస్ అనే మాట అచ్చులో తప్ప వాస్తవంలో కనిపించడం లేదు..
- ఈ పరిస్థితులు వాంఛనీయం కాదు.. మార్పు అనేది అసాధ్యం కూడా కాదు..
- పోలీస్ వ్యవస్థ సంపూర్ణంగా ప్రక్షాళన కావాలన్నదే

" ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " ఆరాటం, పోరాటం..

పోలీస్ అంటే ఎంతో పవర్ ఫుల్.. పోలీస్ వ్యవస్థ ఈ సమాజంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనది.. దేశ సరిహద్దుల్లో సైనిక శక్తి కంటికి నిద్ర లేకుండా దేశ జనాభాను కాపాడుతోందో.. అంతే బాధ్యతగా దేశంలోని అన్ని ప్రాంతాలను సురక్షితంగా కాపాడే బాధ్యత పోలీస్ స్వీకరించింది.. ఏ సమయంలో ఎలాంటి ఆపద వచ్చినా క్షణాల్లో పోలీసులు వచ్చి కాపాడతారు అన్న ధైర్యంతోనే హాయిగా జీవిస్తున్నాం.. కంటినిండా నిద్రబోతున్నాం.. దొంగలు, రౌడీలు, ఇతర ముష్కరులు ఎంతమంది ఇబ్బందులు కలిగించినా పోలీసులు చూసుకుంటారు అనే నిశ్చింతతో జీవితాన్ని గడిపేస్తూ ఉంటాం.. తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి.. విధులు నిర్వహించి ఎంతో మందిని కాపాడిన గొప్ప చరిత్ర పోలీసులకు ఉంది.. కరడుగట్టిన దోషులను సైతం కట్టింది చేసిన విజయగాధలు ఎన్నెన్నో పోలీసు వ్యవస్థలో మనం చూస్తూ ఉంటాం.. అలాంటి సంఘటనలు, అలాంటి వార్తలు చదివినప్పుడు పోలీసులంటే ఎనలేని గౌరవం కలుగుతుంది.. కానీ ఈ పోలీసు వ్యవస్థలో కొంతమంది చేస్తున్న పనుల వలన యావత్ పోలీసు వ్యవస్థకే మలినం అంటుతోంది.. జరుగుతున్న సంఘటనల నేపథ్యంలో పోలీసు వ్యవస్థ అంటేనే అసహ్యం కలుగుతోంది.. డబ్బుకు, రాజకీయ పలుకుబడికి, అధికారానికి అమ్ముడుపోయి తమ కర్తవ్యాన్ని తాకట్టుపెడుతున్నారు కొందరు పోలీసులు.. మనకు న్యాయం జరుగుతుందని పోలీసుల దగ్గరికి వెళ్తాము.. కానీ పోలీసులే అన్యాయం చేస్తుంటే ఇంకెవరికి చెప్పుకోవాలి.. ఎవరు ధైర్యం ఇవ్వాలి.. అందుకే పోలీసు వ్యవస్థను సంపూర్ణంగా ప్రక్షాళన చేసే దిశగా ఒక కార్యాచరణ రూపొందింది.. అదేమిటో ఇప్పుడు చూద్దాం.. 12లో



## దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ మహాధర్నా




## దిల్లీలో సీఎం రేవంత్




## నిర్మలా సీతారామన్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి..



## బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది: రాహుల్ గాంధీ

12లో




దిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు )లో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయి-న విషయం తెలిసిందే.తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

## తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలు సమర్పించండి.. ఈసీకి సుప్రీం ఆదేశం

%న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది.

బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు.

దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్




సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

భారత శక్తి

# అప్ డేట్ కాకపోతే.. ఇంటికే

ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. లే-ఆఫ్స్ ఐటీ ఉద్యోగుల్లో వణుకుపుట్టిస్తున్నాయి. ఒక్క జూలై నెలలోనే 23 వేల 486 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగించాయి. అంతేకాదు.. 2025లో ఇప్పటివరకూ.. ఈ 7 నెలల వ్యవధిలో 112 ఐటీ కంపెనీలు 81 వేల 28 మందిని ఉద్యోగాల నుంచి తొలగించిందంటే ఐటీ ఉద్యోగుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. లే-ఆఫ్స్ చేసిన కంపెనీల్లో టెక్ దిగ్గజ కంపెనీలైన మెటా, గూగుల్, ఇంటెల్ కూడా ఉన్నాయి.టెక్ ఇంజినీర్లకు గడ్డు పరిస్థితి ఎదురవనుంది. అనేక టెక్ కం పెనీలు వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నాయి. టీసీఎస్ మొదలుకొని ఇంటెల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగించనున్నట్టు పేర్కొంది. మారుతున్న వ్యాపార అవసరాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ)పై పెట్టుబడి, ఖర్చుల్ని తగ్గించుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకుంటున్నట్టు తెలిపాయి. అయితే కొన్ని కంపెనీలు ఈ కోతల సామర్థ్యం, పునర్నిర్మాణంలో భాగంగా చేస్తున్నామని చెబు తున్నాయి.భారతీయ అతిపెద్ద టెక్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. దాని వర్క్‌ఫోర్స్‌ను 2 శాతం మేర తగ్గించనుంది. దీనివల్ల టీసీఎస్‌లో 12వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోను న్నారు. ఏఐ ఆధారిత ఉత్పాదకత లా భాలే లేఆఫ్స్‌కు కారణమని కంపెనీ పేర్కొంది.మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది 15వేల మందిని తొలగించింది. దీంతో పాటు సరైన ప్రదర్శన చేయని మరో 2వేల మందికి కూడా కంపెనీ ఉద్వాసన పలికింది. మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం దాదపుగా 80 బిలియన్ డాలర్లు ఖర్చు పెడుతోంది. దీంతో ఖర్చు ల్ని తగ్గించుకోవడానికి ఉద్యోగుల్ని తీసేస్తున్నట్టు తెలిపింది.ఇంటెల్ ఈ సంవత్సరంలో దాదాపు 24వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని చూస్తోంది. జర్మనీ, పోలండ్‌కు చెందిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసుకుంటున్నట్టు సమాచారం. చిప్ మేకర్ అయిన ఇంటెల్.. ఎన్విడియా నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటుంది.ఈ ఏడాది ప్రారంభంలోనే మెటా తన వర్క్‌ఫోర్స్ నుంచి 5 శాతం మందిని తొలగించింది. తాజాగా కంపెనీలోని రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో ఉద్యోగుల లేఆఫ్స్‌ను ప్రకటించింది. వీటితో పాటు జపాన్ టెక్ దిగ్గజం పానాసోనిక్ కూడా లేఆఫ్స్ జాబితాలో చేరిందిలా ఒకరిద్దరు కాదు.. వేలాది మందిని ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. "ప్రాజెక్టులు లేవు.. పనితీరు సరిగ్గా లేదు" అని పేర్కొంటూ సైలెంట్?లేఆఫ్స్ చేపడుతున్నాయి. ప్రాజెక్టులు, స్కిల్స్ లేవని చెబుతూ రిజైన్ చేయాలని బెంచ్?పై ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నాయి. వాళ్లతో ఎలాగోలా రిజైన్ చేయించి, ఇంటికి పంపించి వేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లేఆఫ్స్?మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న సైలెంట్ లేఆఫ్స్?కు ముఖ్య కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అని? నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. మనుషులు చేయాల్సిన పనులు మొత్తం ఏఐ టూల్స్ చేస్తున్నాయి. దీంతో కంపెనీలు తమ ప్రొడక్షన్ ?కాస్ట్?ను తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తే జీతాల భారం తగ్గుతుందని భావిస్తున్నాయి.బెంచ్?పై ఉన్న ఉద్యోగులతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నాయి. ఐటీ కంపెనీల్లో ఏఐ కారణంగానే చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని, రానున్న రోజుల్లో ఏఐ వాడకం మరింత పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఐటీ రంగంలో నిలదొక్కుకోవాలంటే లేటెస్ట్ టెక్నాలజీని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని, స్కిల్స్ పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఏఐ, రోబోటిక్స్, మెషీన్ ?లర్నింగ్, డేటా అనలిటిక్స్ ?వంటి కోర్సులు నేర్చుకున్నోళ్లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే చాన్స్ ఉందని చెప్పారు.. ఖర్చులను తగ్గించుకు నేందుకు దాదాపు 10వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేసు కుంది. మరో వైపు ఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల ప్రభావం కీలక రంగాలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాదిలో యువత ఎక్కువగా అధిక ఆదాయం ఉన్నవారు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే అవుతున్నారు. వారు పెట్టే ఖర్చులు, పెట్టుబడుల కారణంగానే చాలా రంగాల్లో దూకుడు కనిపిస్తోంది. ఇప్పుడు మెల్లగా సాఫ్ట్ వేర్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో లే ఆఫ్స్ సీజన్ వచ్చేసింది. సాధారణంగా మాంద్యం వల్ల లే ఆఫ్స్ ప్రకటిస్తారు..కానీ ఇప్పుడు ఏఐ, ఆటోమేషన్ వల్ల తొలగింపులు జరుగుతున్నాయి.మాస్ లే ఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఓ రకమైన భయం నెలకొంది. ఉద్యోగ భద్రత గండంగా మారడంతో దీర్ఘకాలిక పెట్టుబడులపై వారు వెనుకడుగు వేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇళ్ల కొనుగోలు వంటి వాటిపై ఆలోచిస్తారు. ఇప్పటికే ఐటీ కారిడార్ ఉన్న హైదరాబాద్ వెస్ట్ లో రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగుపడలేదు. మార్కెట్ కు మించి లగ్జరీ ప్రాజెక్టులు నిర్మించేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ఇంకా డిమాండ్ తగ్గనుంది. సాఫ్ట్ వేర్ పరిశ్రమలో ఎంత పెద్దస్థాయిలో ఉన్నా.. సరే కాస్త ఆలోచిద్దామని అనుకునేవారి సంఖ్య పెరుగుతుంది.ఇతర రంగాల వారిపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై అంచనాలు లేవు. అయితే రియల్ ఎస్టేట్ మందగిస్తే ఇతర రంగాల్లోనూ వ్యాపారాలు మందగిస్తాయి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ అంతా ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటుంది. ఎక్కడ బలహీనమైనా పరిస్థితి తారుమారవుతుంది. అందుకే.. కొంత కాలం ఇబ్బందికర పరిస్థితులు తప్పవన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

విజయవాడ, ఆగస్టు 6

అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు.వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లోనే ఏపీలో జగన్ ఉంటే తమ వ్యాపారాలు బాగుంటాయని తెలంగాణ పాలకులు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. అయితే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విస్తృతికి అక్కడి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీంతో తొలి ఏడాదిలో అమరావతి వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూడలేదు. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు అమరావతిని విస్తరించి ప్రయత్నాలను చేసి చూపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అమరావతిలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు భారీ ఎత్తున కనిపిస్తున్నాయి. వందలాది, వాహనాలు యంత్రాలు, కార్మికులు, ఉద్యోగులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం తుళ్లూరు, వెంకటాయపాలెం, మంగళగిరి ప్రాంతాల పరిధిలో రోజుకు కనీసం 20 నుంచి 30 రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం విశేషం

# గేమ్ ఛేంజర్‌గా సూపర్ సిక్స్

విజయవాడ, ఆగస్టు 6,

ఆయన అభివృద్ధి జపమే చేస్తారు. సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేయలేరు. సాధ్యం కాని హామీలిచ్చారు. బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ అంటూ గగ్గోలు పెట్టింది అపోజిషన్. కానీ ఫస్ట్ టైమ్ టీడీపీ హిస్టరీలోనే కాదు..సీఎంగా చంద్రబాబు ట్రాక్ రికార్డులోనూ..ఈసారి సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు. పలానా స్కీమ్ అమలు అంత ఈజీ కాదు. ఏం చేసినా ఇంప్లిమెంట్ చేయలేరన్న భావించిన పథకాలను కూడా ఒక్కొక్కటి ఇచ్చుకుంటూ పోతున్నారు చంద్రబాబు. చంద్రబాబు అంటే ఓన్లీ డెవలప్‌మెంట్ మాత్రమేనని ఉండే ట్యాగ్‌లైన్‌ను మార్చేస్తున్నారు. ఆడా ఉంటా..ఈడా ఉంటా అన్నట్లుగా ఇటు అభివృద్ధి..అటు సంక్షేమం రెండూ చేస్తా అంటున్నారు. రెండింటిని బ్యాలెన్స్ చేస్తానని చేతలతో ప్రూవ్ చేస్తున్నారు సీఎం చంద్రబాబు. అపోజిషన్ విమర్శలకు అమలుతోనే సమాధానం చెబుతూ వస్తున్నారు.అస్సలు అమలు చేయలేరు. సాధ్యం కాదు. ఖజానా ఖాళీగా ఉంది. ఈ స్కీమ్ అమలు చేయాలంటే అన్ని కోట్లు కావాలి. ఆ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయాలంటే ప్రభుత్వ ఆస్తులు అమ్మినా సరిపోవు అంటూ..ఎక్కడా లేని లెక్కలన్నీ వేసింది అపోజిషన్. పైగా బాబు అంటే అభివృద్ధి పేరుతో కాలం వెళ్లదీస్తారు తప్ప..సంక్షేమం జోలికి వెళ్లరని..పేదోడికి సాయం చేయడం ఆయన డిక్షనరీలోనే లేదని గాయిగత్తర లేపింది వైసీపీ. కానీ తనకంటూ ఓ స్టైల్ ఉందని.. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే తన స్పెషాలిటీ అంటూ సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు.టీడీపీ హిస్టరీలోనే అతి పెద్ద సంక్షేమ పథకం తల్లికి వందనం స్కీమ్‌తో ప్రతి ఇంటికి చేరువైంది కూటమి సర్కార్. ఆ తర్వాత అమలు సాధ్యం కాదని..రైతులకు సాయం చేయలేరని నమ్ముకున్న వైసీపీకి మరోసారి షాక్ ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఏకంగా అన్నదాత సుఖీభవ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసి రైతు రాజ్యంగా చెప్పుకుంటున్నారు. అధికారంలో వచ్చిన తొలినాళ్లలోనే పెన్షన్‌ను 4వేలకు పెంచి ప్రతీ నెల ఫస్ట్‌నే ఇస్తున్నారు.ఈ మూడు స్కీమ్స్ విషయంలో అపోజిషన్‌తో పాటు అందరి అంచనాలను చంద్రబాబు తలకిందులు చేశారనే చెప్పాలి. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చి పేదలకు దగ్గరైంది కూటమి సర్కార్. ఇక తల్లికి వందనవే తమ ఆయుధమకున్న వైసీపీకి..ఆ స్కీమ్ ఇంప్లిమెంట్‌తో తన థర్టీ ఇయర్స్ ఎక్స్‌పీరియన్స్ ఏంటో చూపించారు చంద్రబాబు. నీకు పదిహేను..నీకు పదిహేను..నీకు పదిహేను..అంటూ వైసీపీ అధినేతతో సహా ఆ పార్టీ నేతలు చేసిన విమర్శలకు ఆన్సర్ ఇచ్చేసింది కూటమి సర్కార్. ట్రోలింగ్స్‌కు, అపోజిషన్ అటాక్‌కు అసలు సిసలు సమాధానం స్కీమ్ అమలుతోనే ఇచ్చినట్లు అయింది.అయితే సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేయరు, ఆయనకు ఆ ట్రాక్ రికార్డు అన్నది లేదంటూ విపక్ష వైసీపీ పదే పదే చేసిన విమర్శలకు సరైన బదులునే చంద్రబాబు ఇచ్చారని అంటున్నారు. దేశంలోనే ఎక్కడా ఎవరూ చేయని విధంగా ఆ మాటకు వస్తే టీడీపీ చరిత్రనే తిరగరాసేలా పెద్ద పెద్ద స్కీమ్‌లను ఇంప్లిమెంట్ చేసి చూపిస్తున్నారని అంటున్నారుమామూలుగా అయితే అధికార పక్షం హామీలు అమలు చేయకపోతేనే అపోజిషన్‌కు అస్త్రంగా మారే అవకాశం ఉంటుంది. అలా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమకు ఈజీగా దొరికిపోతారనుకున్న వైసీపీకి ఒక్కో స్కీమ్ ఇంప్లిమెంట్‌తో ఝలక్ ఇస్తున్నారు చంద్రబాబు. అభివృద్ధికే బాబు అంబాసిడర్ అని అనుకునే వారికి సంక్షేమానికి కూడా తాను అసలైన చిరునామా అని అనిపించుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది.ప్రతిపక్షానికి ఎజెండా లేకుండా.. అస్త్రాలన్నింటినీ లాగేసుకుంటున్నారు చంద్రబాబు. దీంతో వైసీపీ కూడా రూట్ మార్చిందంటున్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వం పథకాలు ఇవ్వడం లేదన్న విమర్శల కంటే..తమ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని..రాజకీయంగా వేధిస్తున్నారని..రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని వైసీపీ కొత్త రాగం అందుకుందన్న టాక్ వినిపిస్తోంది.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ స్కీమ్‌ల అమలుతో కూటమి సర్కార్‌పై పాజిటివ్ టాక్ పెరుగుతుందనే చెప్పొచ్చు. అసలు ఇవ్వరన్న ప్రచారం నుంచి ఇస్తారన్న ప్రచారం దాకా..ఇచ్చేవరకు తీసుకొచ్చిన పథకాలు..ప్రతీ ఇంటికి చేరుతున్నాయంటున్నారు. దీంతో వైసీపీ మరో దారిలో కూటమిని పబ్లిక్‌లో నెగెటివ్ చేసే స్కెచ్ వేసిందన్న టాక్ నడుస్తోంది.అయితే చంద్రబాబు మాత్రం సంక్షేమానికి ఇస్తున్న ప్రయారిటీ చూస్తుంటే..ఇదో పెద్ద ప్లానే వేశారన్న చర్చ అయితే నడుస్తోంది. స్కీమ్‌ల విషయంలో జనం నుంచి వ్యతిరేకత రాకముందే ఓ పథకాన్ని అమలు చేసుకుంటూ పోతున్నారు. ఇక చంద్రబాబుకు ఆల్రెడీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్న పేరు ఉండే ఉంది. అటు అభివృద్ధి, అటు సంక్షేమం రెండూ బ్యాలెన్స్ చేస్తుండటంతో..ఇప్పుడున్న పరిస్థితుల్లో కూటమి హవాకు ఢోకా ఉండకపోవచ్చన్న టాక్ వినిపిస్తోంది. అయితే వైసీపీ మాత్రం స్కీమ్‌ల ఇంప్లిమెంట్‌లో లూప్‌హోల్స్ వెతికే పనిలో పడింది

## భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయిన భార్య : తీవ్ర మనస్తాపంతో భర్త ఆత్మహత్య

మందమర్రి

మందమర్రి 2వ జోన్ లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి..వివరాల్లోకి వెళ్ళితే.. మృతుని అన్న శనిగారపు సాగర్ తెలిపిన వివరాల ప్రకారం...తన తమ్ముడు అయినా శనిగారపు కార్తీక్ అనే వ్యక్తి కి 2018 వ సంవత్సరంలో హనుమకొండకు చెందిన లాస్య అను అమ్మాయితో వివాహం జరిగింది..ప్రస్తుతం ఒక బాబు మరియు పాప అయితే గత నెల రోజుల నుండి వారి ఇరువురి భార్యాభర్తలకు గొడవలు జరిగి తన భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయి నెలరోజులు నుండి తన తల్లి గారి ఇంట్లో ఉంటుందని దీంతో తీవ్ర మనస్తాపం చెందిన కార్తీక్ ప్రతిరోజు ఆమె గురించి బాధపడుతూ నిన్న మధ్యాహ్నం 3.00 గంటలకు కూడా తన కుటుంబ సభ్యులతో నా భార్య ఇంటికి రావడం లేదు అని చెప్పుకొని బాధపడి తన ఇంట్లోకి వెళ్లి తలుపులు పెట్టుకున్నాడని ఆ తర్వాత వారు ఎన్నిసార్లు అతనికి ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయలేదని ...ఈ క్రమంలో తన అన్నయ్య శనిగారపు సాగర్ మరియు అతని భార్య నిత్యాను తీసుకొని తమ్ముడి ఇంట్లోకి వెళ్లి డోర్ తీసి చూడగా తన తమ్ముడు అయిన కార్తీక్ ఫ్యాన్ కి ఉరివేసుకొని ఉన్నాడని వెంటనే అతడిని మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడని తెలిపారు..అప్పటికే అతని తమ్ముడు కార్తీక్ చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధారించినట్లుగా తెలిపారు..మృతునికి కొడుకు ఆర్యన్ 7 సంవత్సరాలు కూతురు ఆరాధ్య 5 సంవత్సరాలు ఉన్నారు..మృతుని అన్న సాగర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎఎస్ఐ మజీద్ ఖాన్ తెలిపారు....

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్., కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర., ప్రముఖ సినీ నటి రమ్యకృష్ణ వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా? ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## ప్రో.జయశంకర్ కు సీఎం రేవంత్ నివాళులు

హైదరాబాద్ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాసం, నిచ్ఛ్వాసాలుగా జీవిత పర్యంతం గడిపిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన నిర్విరామ కృషిని, సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. జయశంకర్ సార్ స్వరాష్ట్ర కలల జెండాను.. భవిష్యత్ అజెండాను ఎన్నడూ వదలిపెట్టలేదన్నారు. తెలంగాణే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బతికారని, కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. తన జీవితం తెలంగాణకు అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం, ప్రజలు ఏవిధంగా నష్టపోయారో గణాంకాలతో సహా ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్ధాలు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్ దేనని ముఖ్యమంత్రి కొనియాడారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆయన ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు

# పవర్ బ్రోకర్‌గా వెంకటేష్ నాయుడు

తిరుపతి, ఆగస్టు 6,

వెంకటేష్ నాయుడు మామూలోడు కాదు. అన్ని పార్టీలు, సినిమా వాళ్లతో అతనికి సంబంధాలున్నాయని ఫొటోలు వెల్లడిస్తున్నాయి. అతను ఒక పవర్ బ్రోకర్ గా చెబుతున్నారు. వెంకటేష్ నాయుడు ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద దుమారం రేపుతున్నాడు. రెండు రోజులుగా ఇతని చుట్టూనే రాజకీయం నడుస్తోంది. అటు వైసీపీకి ఇటు టీడీపీ మధ్య మాటల యుద్ధానికి కేంద్ర బిందువు అయ్యాడు.చెవిరెడ్డి అనుచరుడిగా ప్రచారం జరుగుతోన్న ఈ వెంకటేష్‌నాయుడు, రెండు రోజుల క్రితం నోట్ల కట్టలను లెక్కిస్తున్న వీడియో వైరల్ అయింది. దాదాపు 35 కోట్ల రూపాయల నగదు ను లెక్కించే వీడియో బయటపడటంతో ఎవరీ వెంకటేశ్ నాయుడు అన్న చర్చ జరుగుతుంది. వెంకటేశ్ నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి. అతను ప్రయివేటు ఫ్లైట్ లలో తిరుగుతూ పారిశ్రామికవేత్తలకు కావాల్సిన పనులు చేయించిపెడుతుంటాడు. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఫొటోలు దిగడంతో పాటు వారిని మంచి చేసుకోవడం వెంకటేష్ నాయుడు కు వెన్నతో పెట్టిన విద్య. అయితే వెంకటేష్ నాయుడు లెక్కిస్తున్న 35 కోట్ల రూపాయల క్యాష్ ఎవరికి చెందిందన్న దానిపై లోతుగా సిట్ అధికారులు విచారిస్తున్నారు. లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అనుచరుడుగా ఉన్నారు. రెండు వేల నోట్లు ఉండటంతో... కానీ ఈ నోట్ల కట్టల్లో రెండు వేల రూపాయల నగదు కూడా ఉండటంతో ఇది ఎప్పుడు తీసిన వీడియో అన్న దానిపై చర్చ జరుగుతుంది. రెండు వేల కోట్ల రూపాయల నోట్ల రద్దయిన తర్వాత తీసిన ఫొటోనా? అంతకు ముందు తీసిన ఫొటానా? అని అనుమానిస్తున్నారు. ఎన్నికలకు ముందు నందిగామలో పట్టుబడిన క్యాష్ కూడా వెంకటేష్ నాయుడు నిందితుడిగా ఉన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కు సంబంధించిన నగదా? లేక మరైదనా క్యాషా? అన్న కోణంలో సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, సెలబ్రిటీలతో సత్సంబంధాలు పెంచుకుంటూ నగదును మళ్లించడంలో వెంకటేష్ నాయుడు దిట్టగా పేరుపొందారంటున్నారు. ఎవరు అధికారంలో ఉంటే...? 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలకు వెంకటేష్ నాయుడు చేరువయ్యాడు. వారికి అనుకూలంగా పనిచేశాడంటున్నారు. తర్వాత 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే టీడీపీ నేతలతో కూడా కలసి తిరగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. వారితో కూడా దిగిన ఫొటోలు ఇప్పుడు వైసీపీ సోషల్ మీడియాలో పెడుతున్నారు.లిక్కర్ డబ్బులను దాచడం, తరలించడంలో వెంకటేష్ నాయుడు కీలకపాత్ర పోషించారనీ, చెవిరెడ్డి సహా వైసీపీలో కీలక నేతలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయనీ టీడీపీ విమర్శలు చేస్తోంది. అయితే టీడీపీ విమర్శలకి వైసీపీ రివర్స్ ఎటాక్ స్టార్ట్ చేసింది.కేవలం వైసీపీ నేతలతోనే కాదు, టీడీపీ సహా పలు పార్టీల కీలక నేతలతో ఈ వెంకటేష్ నాయుడు ఫోటో దిగాడు. కేంద్ర మంత్రులు, టీడీపీ నాయకులు, బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు జగన్‌తోనూ ఫోటోలు దిగారాయన. ఈ ఫోటోలను విడుదల చేసి.. టీడీపీకి కౌంటర్ ఇస్తోంది వైసీపీ.వెంకటేష్ నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అందరితోనూ సన్నిహితంగా ఉంటారని వైసీపీ చెప్తోంది. అతని వ్యాపారానికి సంబంధించిన డబ్బును.. లిక్కర్ డబ్బు అంటూ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. అది లిక్కర్ డబ్బు అయితే, ఎన్నికల్లో పంచింది అయితే, 2 వేల రూపాయల నోట్లు ఎందుకు ఉంటాయని వైసీపీ ప్రశ్నిస్తోంది. అయితే.. వెంకటేష్‌నాయుడికి వైసీపీతోనే లింకులు ఉన్నాయని అధికార కూటమి వాదిస్తోంది.దీంతో అసలు లిక్కర్ వివాదం కాస్తా పక్కకు వెళ్లి.. వెంకటేష్ నాయుడు ఎవరి అనుచరుడు అనే చర్చ నడుస్తోంది. మీవాడు అంటే మీ వాడు అంటూ వైసీపీ టీడీపీ విమర్శలు చేసుకుంటుంటే ఎవరి వాడో త్వరలో కోర్టులో తెలుస్తుందని అంటోంది సిట్.అయితే ఇతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని పనులు చేయించుకుంటూ, చేసి పెడుతూ వారికి లబ్ది చేకూరుస్తుంటాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వెంకటేష్ నాయుడు ను విచారిస్తే తప్ప పూర్తి విషయాలు వెలుగుచూసే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఇతని బ్యాక్ గ్రౌండ్ చూసి పోలీసు అధికారులే బిత్తరపోతున్నారు. రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. మొత్తం మీద భారీ నగదుతో ఉన్న వెంకటేష్ నాయుడు వీడియో వైరల్ గా మారింది

# రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

మొయినాబాద్

మారుతి బెలెనో కార్ కు వెనకా నుండి టయోటా ఫార్చునర్ కారు ఢీకొనడంతో కారు లారీపైకి దూసుకెళ్లింది. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లారీని మారుతి బెలెనో కారు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరదాగా క్రికెట్ ఆడదామని హైదరాబాద్ నుండి మొయినాబాద్ వస్తున్న సమయంలో బెలోనో కార్ ను వెనకనుంచి టయోటా ఫార్చునర్ కార్ అతివేగంతో ఢీకొనడంతో ఎదురుగా వస్తున్న ఉన్న బియ్యపు లారీని ఢీకొన్నది. మారుతి బెలోనో కార్ లో ఉన్న డ్రైవర్ మృతి చెందాడు. అతివేగమే ప్రమాదకరమని స్థానికులు అంటున్నారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భర్త అనుమానిస్తున్నాడని భార్య ఆత్మహత్య

కరీంనగర్

కరీంనగర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భర్త అనుమానిస్తున్నడ నే కారణం తో తాను ఎవరితో మాట్లాడడం లేదని సెల్ఫీ విడియో తీసి బలవన్మరనానికి పాల్పడింది ఓ వివాహిత.దీంతో మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు పోలీసులు.

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ కు చెందిన శ్రావ్య రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలానికి చెందిన ధర్మతేజ్ ను ప్రేమించి 2020 లో వివాహం చేసుకుంది.వివాహం తర్వాత బోయినపల్లి లో భర్త తో ఉన్న శ్రావ్య కు బాబు జన్మించాడు అనంతరం ధర్మతేజ్ ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వెళ్ళాడు. అప్పటి నుండి శ్రావ్య తాడికల్ గ్రామం లోని ఉంటుంది. కొద్ది రోజుల క్రితం నుండి ధర్మతేజ్ శ్రావ్య వేరే వారితో మాట్లాడుందంటూ శ్రావ్య ను మానసికం గా వేధిస్తున్నాడు. దీంతో మనస్థాపానికి గురైన శ్రావ్య ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు పోలీసులు.ఆత్మహత్య చేసుకునే ముందు శ్రావ్య తీసిన సెల్ఫీ విడియో బయటికి రావడంతో సెల్ఫీ విడియో చూసిన వారంత కన్నీటి పర్యంతమవుతున్నారు.

# భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించింది చేనేత

## -నేడు జాతీయ చేనేత దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. భారత స్వాతంత్రోద్యమంలో చేనేత అహింసాయుత ఉద్యమానికి నాంది పలికిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన యర్రమాద వెంకన్న నేత చేనేత దినోత్సవానికి సరైన తేదీ కోసం అధ్యయనం చేశాడు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్‌హాల్‌లో 1905 ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతోపాటూ దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. అలా విదేశి వస్తు బహిష్కరణలో కీలకపాత్ర వహించిన ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా చేయాలని పిలుపునిచ్చాడు.అప్పటి భారత రాష్ట్రపతిప్రతిభా పాటిల్, అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి శ్రీ శంకర్ సింగ్ వాఘేలా, ఎల్.కె.అద్వానీ లతోపాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు వెంకన్న ప్రయత్నాన్ని అభినందిస్తూ సందేశాలు పంపారు. 2008 నుండి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరిపింది. 2008, ఆగస్టు 7న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖరరెడ్డి వచ్చాడు. 2012, ఏప్రిల్ 6న రవీంద్రభారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించాడు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చాడు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రాంత ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. 2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికారికంగా ప్రారంభించారు.

=================

# ఆగస్టు 19నుంచి పీ4

తిరుపతి, ఆగస్టు 6

ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఆగస్టు 19 నుంచి ఏపీలో పీ-4 కార్యక్రమం అమలు కానుంది. ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పీ-4 కార్యక్రమం కింద ఇప్పటికే మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఇప్పటి వరకూ సుమారుగా లక్ష మంది మార్గదర్శులను, 9 లక్షల 37 వేల బంగారు కుటుంబాలను ఏపీ ప్రభుత్వం గుర్తించింది. అయితే మార్గదర్శుల ఎంపికలో బలవంతం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆగస్టు 19 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కార్యక్రమం అమల్లోకి రానుంది. ఆగస్టు 19 నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీ-4 కార్యక్రమం అమలుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన సమీక్షా సమావేశంలో సీఎంతో పాటుగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే మార్గదర్శుల ఎంపికలో వ్యతిరేకత రాకుండా చూడాలని చంద్రబాబు సూచించారు.మరోవైపు పీ-4 కార్యక్రమం కింద సంపన్న వర్గాలలోని తొలి 10 శాతం మంది.. అట్టడుగున ఉన్న 20 శాతం వర్గాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటమే దీని ముఖ్య ఉద్దేశం. దత్తత తీసుకునే వారిని మార్గదర్శులు అని.. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొంటారు. అయితే మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. మార్గదర్శులుగా మారాలని ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అధికారులను ఆదేశించారు. మంచి పనులను అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తారని.. ప్రజలలో వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అప్పట్లో జన్మభూమి, శ్రమదానం చేపట్టిన సమయంలోనూ ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నట్లు చంద్రబాబు గుర్తు చేశారు.మరోవైపు బంగారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. బంగారు కుటుంబాలకు యథాతథంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుతుందని.. అలాగే పీ-4 కార్యక్రమం కింద అదనపు సాయం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు చంద్రబాబు తెలిపారు.

# ఆగస్ట్ 25 నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నెల్లూరు, ఆగస్టు 6,

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య గమనిక.. ఏపీలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆగస్ట్ 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారితో పాటుగా.. కొత్తగా బియ్యం కార్డులు పొందుతున్న వారికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఆగస్ట్ 25వ తేదీ నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరగనుంది. స్మార్ట్ రేషన్ కార్డుల మీద ఎలాంటి రాజకీయ నేతల ఫోటోలు ఉండవని.. కేవలం కుటుంబసభ్యుల వివరాలు, కుటుంబ యజమాని ఫోటో మాత్రమే ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇక స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డుల సైజులో ఉంటాయి. దీంతో ఎక్కడికైనా జేబులో పెట్టుకుని తీసుకెళ్లేందుకు వీలవుతుంది.ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. భారీగా సంకాలు పెంచుతానని మరోసారి బెదిరింపులుమరోవైపు మే 7వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అలాగే మార్పులు, చేర్పుల కోసం అవకాశం కల్పించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం చెప్తోంది. ఇక కొత్త రేషన్ కార్డు దరఖాస్తు స్టేటస్ చెక్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం ఏపీ సేవా పోర్టల్ అధికారిక వెబ్‌సైట్ ప్రతిబింబాలు:// లబలిబనిశ్రీతినిన.జీజా.ఐనీల.తిని/ సందర్శించాలి. ఈ సైట్‌ను ఓపెన్ చేసి.. హోమ్ పేజీలో ఉన్న ఆ తర్వాత రేషన్ కార్డు దరఖాస్తు చేసిన సమయంలో ఇచ్చిన నంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత కింద క్యాప్చాను నమోదు చేసి సెర్చ్ మీద క్లిక్ చేస్తే రేషన్ కార్డు స్టేటస్ కనిపిస్తుంది. రేషన్ కార్డు దరఖాస్తు ఏ దశలో ఉందనే వివరాలను తెలియటంతో పాటుగా.. పెండింగ్ ఉంటే.. ఎవరి వద్ద పెండింగ్‌లో ఉందో తెలుస్తుంది. అలాగే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా రేషన్ కార్డు స్టేటస్ తనిఖీ చేసుకునే వీలుంది. హాయ్ అని నమోదు చేసి.. సివిల్ సప్లై సేవలను ఎంచుకుని అడిగిన వివరాలను నమోదు చేస్తే.. కొత్త రేషన్ కార్డు దరఖాస్తు స్థితి తెలుస్తుంది.ఈ సైట్‌ను ఓపెన్ చేసి.. హోమ్ పేజీలో ఉన్న 'ఆవతీలతిఇవ తీవనబీవబలి ాబిజీబిబ అష్ఞఇఆ.'సెర్చ్ లింక్ మీద క్లిక్ చేయాలి.

=

# స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు

ఒంగోలు, ఆగస్టు 6,

దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ గా ఇది రికార్డులకెక్కబోతుండటం విశేషం. ఈ స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు భాగస్వామ్యం కాబోతున్నాయి. గ్రీన్ ఎనర్జీ.. శక్తి వనరుల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు జరుగుతున్న రోజులివి. పునరుత్పాదక శక్తి వనరులపై ప్రపంచం ఆధారపడుతోంది. అదే సమయంలో గ్రీన్ ఎనర్జీ కూడా సరికొత్త ఒక విప్లవానికి నాంది పలుకుతోంది. ఈ గ్రీన్ ఎనర్జీ విషయంలో ఏపీ ముందు వరుసలో ఉండటం విశేషం. ఇందులో భాగంగానే తాజాగా స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహణకు ఏపీని ఎంపిక చేసుకున్నారు. సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనిషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సోలార్, విండ్ పవర్ పరిశ్రమలకు చెందిన దిగ్గజాలు, శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ ను వారు రూపొందిస్తారు. ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్ ను కూడా ప్రారంభిస్తారు. వర్క్ ఫోర్స్ కి డిమాండ్ ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీకి డిమాండ్ పెరుగుతోంది, దీంతో ఈ రంగంలో నిపుణులైన ఉద్యోగులకు కూడా డిమాండ్ ఉంది. అందుకే డిమాండ్ ఉన్న ఈ రంగంలో పరిశ్రమలు ఏర్పాటుతోపాటు, దానికి అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు ఏపీ ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. గ్రీన్ ఎనర్జీ కంపెనీలు కూడా ఇందులో భాగస్వాములు కావడం విశేషం. గ్రీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన నిపుణుల కొరత లేకుండా చేసేందుకు కంపెనీలు చొరవ చూపుతున్నాయి. ఆ చొరవకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తోంది. ఏపీ కేంద్ర బిందువు భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2030 నాటికి 160 గిగావాట్ల సోలార్, విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ కార్యాచరణ రూపొందించింది. ఈ లక్ష్యాన్ని అందుకోవాలంటే పరిశ్రమలు రావాలి, అదే సమయంలో దానికి అవసరమైన నిపుణులు కూడా అవసరం అవుతారు. స్కిల్ వర్క్ ఫోర్స్ విషయంపై కూడా ఏపీ దృష్టి పెట్టడం విశేషం. ఆంధ్రప్రదేశ్ ని గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో శిక్షణ ఇవ్వబోతున్నారు. ఇన్ స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ అన్నీ ఇందులో కవర్ చేస్తారు. క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలోనే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎక్స్ పోర్టేషన్ కి కూడా ఏపీ కేంద్ర బిందువు కాబోతోంది

# మహ్మదాబాద్ ఎస్టీ హాస్టల్ లో ఏసీబీ తనిఖీలు

మెదక్

నర్సాపూర్ (మం) మహ్మదాబాద్ ఎస్టీ హాస్టల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు జరిపారు. బుధవారం ఉదయం నుంచి హాస్టల్లో సోదాలు కొనసాగాయి. హాస్టల్ రికార్డ్స్ ని ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ వార్డెన్ రేఖను ఏసీబీ డిఎస్పీ సుదర్శన్ ప్రశ్నించారు.

# రోడ్డు ప్రమాదంలో సిపిఐ నేత మృతి

సూర్యాపేట

సూర్యాపేటలోని ఎన్టీఆర్ పార్క్ జాతీయ రహదారి 65 పై వద్ద బుధవారం తెల్లవారుజామున లారీ కారు ఢీకొన్న ప్రమాదంలో సిపిఐ నేత అయోధ్య మృతి చెందారు. ఘటనలో కారు డ్రైవర్ కి గాయాలు కాగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కి తరలించారు

# అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం

సింహాచలం

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్ఠింప జేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన పుణ్యాహ వచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కంకణ ధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ,తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

బద్వేలు రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ శ్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని డీసీసీబీడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.సమర్ధంగా పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నాం.రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం .6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు ఉచిత ప్రయాణం కోసం రూ.1,950 కోట్ల వ్యయం అవుతుంది .3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు సీఎం ఆదేశించారని తెలిపారు వచ్చే రెండేళ్లలో 1400 ఎలక్ట్రిక్ బస్సుల్లో కొనుగోలు చేస్తాం.మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు ఏదొకటి చూపించాలి .డ్రైవర్లు, మెకానిక్‌ల నియామకాలు రెండ్రోజుల్లో చేపడతాం .ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపడతామని తెలిపారు.స్త్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.సమర్ధంగా పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నాం.రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం .6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు ఉచిత ప్రయాణం కోసం రూ.1,950 కోట్ల వ్యయం అవుతుంది 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు సీఎంరాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు .పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చునని తెలిపారు మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డు ప్రయాణసమయంలో వెంట తెచ్చుకోవాలని సూర్య నారాయణరెడ్డి కోరారు

# మున్సిపల్ జాగా కబ్జా

## జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూమి అన్యాక్రాంతం

జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న మున్సిపల్ సర్కారు భూములు కబ్జాకు గురి అవుతున్నాయి , మొదట్లో చిరు వ్యాపారులు ముసుగులో పాగా వేసిన కొందరు క్రమంగా వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా ఏకంగా పెద్ద నిర్మాణం చేపట్టి కొందరు సొంత వ్యాపారం చేసుకుంటుండగా మరి కొందరు అద్దె ఇన్నా సొమ్ము చేసుకుంటున్నారు , ప్రతి నెల షాప్ విస్తీర్ణం బట్టి రూ 5 వేల నుండి 20 వేల వరకు అద్దె వసూలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు అక్రమ దారులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండటంతో అధికారులు సైతం ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమాల జోలికి వెళ్లడం లేదని విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి మున్సిపల్ , ప్రభుత్వ స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు దీంతో ఆయా ప్రభుత్వ శాఖలు భారీ ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.×గొల్లపల్లి రోడ్డులో అక్రమంగా వ్యాపార సముదాయాలు జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డులో ఎడమవైపు రోడ్డు పక్కన ఉన్న పెద్దని అక్రమంగా చేపట్టిన నిర్మాణం లేదన్న ఆరోపణలు ఉన్నాయి వీటి ద్వారా ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుంది మరోవైపు ఇక్కడ తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకున్న కొందరు అక్కడి నుండి కదలడం లేదు టీ స్టాల్ బండ్ల దుకాణాలు కేఫ్స్ నిర్వహణను వారు ఇలా చాలామంది చిరు వ్యాపారాలు అక్రమదారులకు ప్రతినెల అద్దె చెల్లిస్తున్నట్లు సమాచారం నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండటం హాస్పిటల్ జోన్ కారణంగా అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఎరుకుగా మరి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఇరుకుగా మారి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు అక్రమణకు గురైన దుకాణాలు ఖాళీ చేయడంతో పాటు మరోచోట స్టేట్ వండర్స్ కోసం ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు × మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా.. జగిత్యాలలోని కొత్త బస్టాండ్ ఇన్ గేట్ కు ఎదురుగా మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా కూరల్లో చిక్కుకున్నది ఇక్కడ ఉన్న మున్సిపల్ భూమిలో కొందరు వ్యక్తులు 20 వరకు షెడ్లు వేసి వారి ఆధీనంలో ఉంచుకుంటున్నారు జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత భూముల విలువ పెరగడంతో పాటు బస్టాండుకు సమీపముగా ఉండడం వ్యాపారానికి అడ్డాగా కావడంతో కబ్జాదారులు ఆక్రమించుకున్న దుకాణాలను అద్దెకు ఇస్తూ వేల రూపాయలు వసూలు చేసుకుంటున్నారు, ఒక సాధారణ వ్యక్తి విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే ధ్రువపత్రాలు అడిగే అధికారులు ఇవ్వని విద్యుత్ అధికారులు ఆక్రమించిన షెడ్లకు, టేలాలకు ఏ విధంగా అనుమతి ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇక్కడ షాపులు ఏర్పాటు చేసుకున్న కొందరు వ్యక్తులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతోనే అధికారులు ఆ భూముల జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి

# పోలీస్ స్టేషన్ కు చేరిన టీచర్ల రచ్చ

అదిలాబాద్, ఆగస్టు 6, (న్యూస్ పల్స్)

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే విద్యాశాఖ వివాదాస్పదంగా మారుతుంది. జిల్లాలో విద్యాశాఖ పరిపాలన తీరుపై విద్యా వర్గాల్లో చర్చ జరుగుతుంది. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ పనితీరులో మార్పు రాకపోగా పరస్పరం ఫిర్యాదులతో పంచాయితీ పోలీస్ స్టేషన్ వరకు చేరుకోవడం చేరడం విద్యాశాఖకు తీరని మచ్చగా మారుతుంది.జిల్లా విద్యాశాఖ అధికారి అందులో పని చేసే మరో అధికారి తమను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేత పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయడం వివాదాలకు మరింత ఆద్యం పోసింది జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ పనితీరు రెండేళ్ల నుంచి ఏదో ఒక అంశం వివాదాస్పదంగా మారడంతో విద్యార్థుల భవిష్యత్తు విద్య అమలు తీరుపై ప్రభావాన్ని చూపెడుతుంది. గత ఏడాది విద్యా శాఖలో పనిచేసే ఉపాధ్యాయులు బిట్కాయిన్ వ్యాపారంలో చిక్కి ఐదుగురు అరెస్టు వరకు వెళ్లడం రాష్ట్రంలోని చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసింది 756 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి ఇందులో ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో తెలుగు ఇంగ్లీషు ఉర్దూ మరాఠీ మీడియం పాఠశాలలు ఉండగా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కొందరు సదరు విధులకు హాజరు కాకుండా సంఘాల పేరుతో బయట వ్యాపారం చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అప్పటి కలెక్టర్ ఉపాధ్యాయులకు ప్రతిరోజు లైన్ లోకేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవలే దాన్ని అమలు చేయకపోవడంతో జిల్లాలు ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో బడులకు డుమ్మా కొడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నట్టు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి తీరుపై సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతుం ది. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేసుకున్నప్పటికీ ఫలితాల్లో కూడా ఎలాంటి మార్పు కనిపించలేదు. రెండేళ్లుగా పదవ తరగతిలో నిర్మల్ జిల్లా రాష్ట్రస్థాయిలోని ప్రథమ స్థానంలో నిలపగా ఈ విద్యాశా ఖ అధికారి పని తీరు కారణంగా ఆస్థానం 15కు పడిపోయిందని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుఇటీవలి నిర్వహించిన ఉపాధ్యాయుల సర్దుబాటులో విద్యాశాఖ అధికా రులు నిబంధనలకు వ్యతిరేకంగా సర్దుబాటు ప్రక్రియ వారు అనుకున్న వారికి చేసినట్టు చర్చ జరుగుతుంది. కొందరు ఉపాధ్యాయుల సంఘాల నేతల డిమాండ్ ను బట్టి వారికి అనుకూలమైన టీచర్లకు సర్దుబాటులో అవకాశం కల్పించారు కుంటాల మండలంలోని కల్లూరు లో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు సర్దుబాటు చేయడంతో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేసిన సంగతి తెలిసింది భైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాల పంపడంతో వారు పాఠశాలకు తాళం వేశారు నిర్మల్ మండలంలోని తల్విదా గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతకు నిర్మల్ పట్టణంలోని కస్బా స్కూలుకు డిప్రెషన్ పై ఓరల్ రూపంలో పంపడంతో ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్టు తెలిసింది.జిల్లాలో మొత్తం 138 మందిని విద్యా శాఖ సర్దుబాటు చేయగా కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యాశాఖ దాన్ని పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ఉపాధ్యా యులను వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పంపడంపై విమర్శలు వస్తున్నాయి. మారుమూల పాఠశాలలు పనిచేసే ఉపాధ్యాయులు సర్దుబాట్లు బాగుండా మైదాన ప్రాంత పాఠశాలకు డిప్యూటేషన్ లపై పంపడంపై కొన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్రంగా మండిప డుతున్నాయి. కొన్ని సంఘాల ఉపాధ్యాయుల కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని వారు డిఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందులో బాగానే మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ నేతతో గొడవ జరిగి వివాదం ఏర్పడి పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. ఉపాధ్యాయ సంఘ నేతపై జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేయడంతో ఆ నేత తలను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం విద్యాశాఖ గాడి తప్పుతున్నందుకు ప్రత్యేక నిదర్శనంగా చెప్పవచ్చు.విద్యాశాఖ అధికారి కూడా కొన్ని విషయాల్లో తాను చెప్పింది విదంగా కొన్ని ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతిరోజు డీఈవో కార్యాల యంలో ఏదో ఒక పంచాయతీ నడుస్తుంది. కేజీబీవీ పాఠశాల తనిఖీల్లో కూడా కొందరికి అన్యాయం చేశారని కొందరు తప్పులు చేసిన పట్టించుకోవడంలేదని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుజిల్లాలో విద్యాశాఖ పనితీరు వివాదాలకు కేంద్ర బిందువు కావడంతో కావడం తో ఆ ప్రభావం ఆ ప్రభావం అటు ఉపాధ్యాయులపై ఇటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై పడుతుంది. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు అందరూ పేద విద్యార్థులకు కావడంతో ప్రభుత్వ పాఠశాల బలోపిత చేసినందుకు జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకోవాలి. పాఠశాలలో నిరంతరంగా తనిఖీలు చేస్తున్న కలెక్టర్ అక్కడి లోపాలను గుర్తించినప్పటికీ చర్యలు చేపట్టడంలో కొంత జాప్యం చేయడం వలన విద్యాశాఖలో వివాదాలు రోజురోజుకు వివాదాలు ముదురుతు న్నాయి.జిల్లా విద్యాశాఖ అధికారి పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ పనితీరుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలి కొందరు ఉపాధ్యాయులు సంఘాల పేరుతో రాజకీయం చేసి విద్యాశాఖను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్న వారిపై దృష్టి సారించి చర్యలకు పూనుకుంటూనే విద్యాశాఖ గాడిలో పడే అవకాశం ఉంది. జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న జిల్లా అధికారులతో పాటు కొందరు అధికారు ల తీరుపై కూడా ప్రత్యేక దృష్టి విద్యా శాఖను గాడిలో పెడితేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు. అధికా రులు ఏమి స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# తల్లి కాంగ్రెస్ తో పిల్ల కాంగ్రెస్ చేతులు...

కడప, ఆగస్టు 6,

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కు దగ్గరవుతోందా? ఆ పార్టీకి మద్దతు తెలుపుతుందా? రాహుల్ గాంధీకి మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దేనికి సంకేతం? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఆ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. అదే సమయంలో సిద్ధాంత పరంగా వ్యతిరేకం అయిన బిజెపితో సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. అయితే ఇప్పుడు రాహుల్ గాంధీతో జతకలవాల్సిన అనివార్య పరిస్థితి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఏర్పడింది.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకూటమి ఘనవిజయం సాధించింది. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తప్పలేదు. కేవలం 11 సీట్లకే ఆ పార్టీ పరిమితం అయ్యింది. అయితే టిడిపి ఇంతటి ఘన విజయానికి కారణం ఈవీఎం లేనని వైసిపి అనుమానిస్తోంది. దీనిపై గట్టి పోరాటమే చేస్తోంది. ప్రత్యేకంగా డిపాజిట్లు కట్టిమరి విచారణ కోరుతోంది. ఒకటి రెండుసార్లు ఎన్నికల కమిషన్ ముందు కూడా హాజరైంది. ఈవీఎంలపై అనుమానాలు, పోలింగ్ నాడు సాయంత్రం వరకు ఓటర్లు బారులు తీరడం వంటి వాటిని ఈసీ కి ఫిర్యాదు చేసింది. మాజీ మంత్రి రోజా లాంటి వారైతే ఈవీఎంల వైపే తరచూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టిడిపి కూటమి విజయాన్ని.. ఈవీఎంల విజయం గా అభివర్ణిస్తున్నారు.అయితే జాతీయస్థాయిలో ఇప్పుడు ఇదే అంశంపై గళం ఎత్తుతున్నారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీఎలక్షన్ కమిషన్ సరైన చర్యలు తీసుకోవడం లేదని.. తన అనుమానాలు అలాగే ఉన్నాయని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కొత్త ఓటర్ల చేరిక వెనుక కుట్ర కోణం ఉందని మండిపడుతున్నారు. ఇదంతా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ తీరు బాగాలేదని ఉదహరిస్తూ చెబుతున్నారు రాహుల్ గాంధీ. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చాలా రకాల తప్పిదాలు జరిగాయని.. అనేక రకాల అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు రాహుల్. అయితే సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. తద్వారా ఏపీలో సైతం అక్రమాలు జరిగినట్లు రాహుల్ గాంధీ ఆరోపించినట్లు అయింది. దీంతో వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్టులు రాహుల్ గాంధీని సమర్థిస్తూ పోస్టులు పెడుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి వైసిపి దగ్గరవుతుందా అన్న అనుమానాలు కూడా పెరుగుతున్నాయి.అయితే ప్రస్తుతం ఏపీలో ఎన్డీఏకూటమి బలంగా ఉంది. కానీ ఇండియా కూటమికి కనీస ప్రాతినిధ్యం లేదు ఏపీలో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ కూటమిలో కూడా లేదు. ఒక విధంగా చెప్పాలంటే తటస్థ వైఖరితోనే ఉన్నారు. జాతీయస్థాయిలో రెండు కూటమిలతో సంబంధం లేకుండా.. టిడిపి తో పాటు జనసేన ను మాత్రమే ప్రత్యర్థిగా భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేయడం లేదు. దానికి కారణం తనపై ఉన్న కేసులే. ఒకవేళ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ కు స్నేహ హస్తం అందిస్తే.. కచ్చితంగా ఆయనకు ఇబ్బందికరమే. అందుకే ఆయన రాహుల్ గాంధీతో చేతులు కలిపే ఛాన్స్ లేదని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# మురుగు నీటికి మ్యాజిక్‌తో చెక్

విజయవాడ, ఆగస్టు 6

పల్లెటూర్లలో మురుగు నీటి సమస్య అంతా ఇంతా కాదు. ఈ మురుగు కాల్వల ద్వారా వచ్చే సమస్యలు కూడా అన్నీ ఇన్నీ కావు. మురుగు నీటితో దోమలు, కలుషిత నీటి కారణంగా వ్యాధులు ప్రబలి పల్లెటూరివాసులు ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు ఏపీ ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించింది. ఈ క్రమంలోనే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపడుతోంది. ఇంట్లో నుంచే వచ్చే మురుగు నీరు వెంటనే భూమిలోకి ఇంకేలా ఈ మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని సోమవరంలో ప్రయోగాత్మకంగా ఈ మ్యాజిక్ డ్రైయిన్లు నిర్మించారు. తాజాగా ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ గుంటూరు జిల్లా తెనాలి మండలంలో ఈ మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనుంది. తెనాలి మండలంలోని కొలకలూరులో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తు?న్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంచి ఫలితాలు ఇవ్వటంతో రెండో ప్రయత్నంగా తెనాలి మండలం కొలకలూరులో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నారు.మరోవైపు ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఇప్పటికే ఇక్కడ పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొలకలూరులో గతేడాది భారీ వర్షాలు కురిశాయి. దీంతో వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండిపోయింది. దీంతో దోమలు అధికమై విషజ్వరాలు, నీరు కలిషితమై అతిసార వచ్చింది. వీధుల్లో నిర్మించిన సిమెంట్ రోడ్ల పక్కన మురుగు నీరు వెళ్లేందుకు కాలువలు నిర్మించకపోవటంతో ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు వాపోయారు. ఈ నేపథ్యంలో మరోసారి ఇలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతో కొలకలూరు బీసీ కాలనీలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు.మ్యాజిక్ డ్రెయిన్ విధానం కింద ఇళ్లల్లో నుంచి వచ్చే వ్యర్థపు నీరు నేరుగా భూమిలో ఇంకేలా చూస్తారు. ఇందుకోసం సిమెంట్ రోడ్డు పక్కన, సమాంతరంగా మురుగు కాలువల స్థానంలో 3 కిలోమీటర్ల మేరకు డ్రెయిన్ నిర్మించనున్నారు. ఇళ్లల్లో నుంచి ఈ డ్రెయిన్‌లోకి చేరిన నీరు అక్కడి నుంచి మరోచోటకు పారకుండా ఉండేందుకు గానూ ఒకటిన్నర మీటర్ల లోతు ఉండేలా రోడ్డుకు పక్కనున్న ప్రదేశంలో ఈ డ్రెయిన్ నిర్మాణం చేపడతారు. అలాగే ప్రతీ 50 మీటర్లకు ఒక ఇంకుడు గుంత తవ్వుతారు. అందులో కంకర రాళ్లు నింపి పైన.. చిప్స్ అమర్చుతారు. డ్రెయిన్ పొడవునా కంకరరాళ్లు నింపుతారు. దీంతో మురికినీరు ఇంకుడుగుంతలోకి చేరిన తర్వాత వడపోతకు గురై.. భూమిలో ఇంకుతుంది. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అధికారులు చెప్తున్నారు.సాధారణంగా ఏర్పాటుచేసే కాంక్రీట్ ఛానెల్ డ్రైనేజ్ వ్యవస్థతో పోల్చితే మ్యాజిక్ డ్రెయిన్ల ద్వారా ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగు నీరు నేరుగా భూమిలోకి ఇంకుతుంది. అలాగే ఖర్చు కూడా వాటితో పోల్చితే తక్కువ కావటంతో ఈ విధానాన్ని మరికొన్ని పల్లెలకు విస్తరించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

# జయంతిపురంలో మిస్సైల్ కేంద్రం...

విజయవాడ, ఆగస్టు 6

ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట నియోజకవర్గంలో రక్షణ పరిశ్రమల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బ్రహ్మోస్ క్షిపణుల తయారీ యూనిట్‌తో పాటు మరికొన్ని రక్షణ రంగ సంస్థలు ఇక్కడ తమ యూనిట్లను నెలకొల్పనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంతో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు శర వేగంగా అడుగులు పడుతున్నాయి. జయంతిపురం, పెద్దవరంలో ఇందుకోసం వందల ఎకరాల భూమి అందుబాటులో ఉంది. దీనివల్ల ఈ ప్రాంతానికి దేశీయంగా గుర్తింపు రావడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట నియోజకవర్గం రూపు రేఖలు మారబోతున్నాయి. ఈ ప్రాంత ప్రజలకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఎలా అంటే జగ్గయ్యపేట నియోజకవర్గంలో రక్షణ పరిశ్రమల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బ్రహ్మోస్ క్షిపణుల తయారీ సంస్థ ప్రతినిధులు తాజాగా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలో ఇక్కడ తమ యూనిట్‌ను నెలకొల్పే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు. బ్రహ్మోస్‌తో పాటుగా మరికొన్ని కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగ సంస్థలు కూడా ఇక్కడ తమ యూనిట్లను ఏర్పాటు చేయనున్నాయి. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు 2025 మే 19న కేంద్రానికి లేఖ రాశారు. జగ్గయ్యపేటలో మిసైల్స్, ఆయుధ తయారీ పరిశ్రమలను నెలకొల్పాలని ఆయన లేఖలో కోరారు. ఈక్రమంలోనే జగ్గయ్యపేటలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. బ్రహ్మోస్ ఏరోస్పేస్ డిఫెన్స్ కార్పొరేషన్ సీఎండీ ఆధ్వర్యంలోని బృందం ఈ ప్రాంతాన్ని ఇప్పటికే రెండుసార్లు సందర్శించా.. యూనిట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించింది. దీంతో త్వరలోనే ఇక్కడ బ్రహ్మోస్ క్షిపణుల తయారీ యూనిట్ ఏర్పాటు కానుందని తెలుస్తోంది.జగ్గయ్యపేట ప్రాంతం విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారికి దగ్గరగా ఉండటం వల్ల ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉందని అంటున్నారు. పైగా ఈ ప్రాంతానికి రైలు, విమాన, రహదారి మార్గాలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుండి కొన్ని గంటల్లోని ఇక్కడకు చేరుకోవచ్చు. పైగా ఈ ప్రాంతంలో ప్రభుత్వ, ఏపీఐఐసీ భూములు వేల ఎకరాల్లో ఖాళీగా ఉన్నాయి. అందుకే డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు ఇది అనువైన ప్రదేశమని అంటున్నారు. ఈక్రమంలో కొన్ని రోజుల క్రితం టీడీపీ ఎంపీల బృందం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి.. రాష్ట్రంలో రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేయాలని కోరింది.బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ కోసం జగ్గయ్యపేట పరిధిలోని జయంతిపురంలో 800 ఎకరాలు, పెద్దవరంలో 1200 ఎకరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ భూముల్లో రక్షణ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నారు. బ్రహ్మోస్ క్షిపణి తయారీ సంస్థ ఇక్కడ ఏర్పాటైతే, జగ్గయ్యపేటకు దేశీయంగా ప్రత్యేక గుర్తింపు వస్తుంది అంటున్నారు.

# గన్నవరంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

గన్నవరం నియోజకవర్గం

సాధారణ తనిఖీల్లో భాగంగా నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు మండలాల్లో ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి తన సిబ్బందితో ఉదయాన్నే గన్నవరంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్, బావాజీ గూడెం లోని ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్, బీసీ బాలికల హాస్టల్, అల్లాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులు కల్పించే వసతులను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూచించిన అల్పాహారంలో మార్పులు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకము, అంగన్వాడీ వ్యవస్థ, వెల్ఫేర్ హాస్టల్స్, పీఎం మాతృ వందనం పథకం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మొదటి డెలివరీ 5 వేలు , రెండవ డెలివరీ ఆడపిల్ల అయితే 6 వేల రూపాయలు ఇచ్చే పథకాల క్రింద ఈ ఫుడ్ కమిషన్ పనిచేస్తుంది. గతంలో హాస్టల్స్ లో చాలామంది విద్యార్థులు కొన్ని కొన్ని ఇబ్బందులు పడుతున్నారు. అందుకని ఎక్కువగా హాస్టల్స్ పైన తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

ఇప్పుడిప్పుడే దాదాపు సమస్యలు సెట్రైట్ అవుతున్నాయి. హాస్టల్స్ నిర్వహిస్తున్న వార్డెన్స్కు ప్రభుత్వం నుంచి రిమునేషన్ కూడా గతంలో కంటే ఇప్పుడు కొంచెం పెరిగింది. 12 వందల నుండి 14 వందల వరకు జరిగాయి. ప్రభుత్వం నుండి ఒక విద్యార్థికి నెలకు 14 వందల రూపాయలు వస్తున్నాయి. ఇంటర్మీడియట్ కంటే పై చదువులు విద్యార్థులకు 16 వందలు వస్తున్నాయి. ద్రవ్యోభలనకు అనుగుణంగా రేట్లు బాగా పెరగడం వల్ల కొంచెం ఇబ్బందులు పడుతున్నారు.. వారంలో మూడు రోజులు చికెను, ఆరు రోజులు గుడ్డు భోజనంలో విద్యార్థులకు అందించడం జరుగుతుంది. సాయంత్రం స్నాక్స్ ఉదయం పాలు రాత్రి ఫ్రూట్స్ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలి. రోజుకు ఒక్కో విద్యార్థికి 46 రూపాయల 67 పైసలు ప్రభుత్వం కేటాయించిన డబ్బులలో మెనూ అడ్జస్ట్ కాక వార్డెన్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న హాస్టలకు టెండర్స్ ఉండవు, డబ్బులు నాలుగు నెలలు ఐదు నెలలు బిల్స్ కాకపోతే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలు ఉండే హాస్టల్లో విద్యార్థులకు మంచి భోజనం ప్రభుత్వం ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను. ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో విద్యార్థులు చాలా యాక్టివ్ గా ఉన్నారు, ఇక్కడ విద్యార్థులకు మంచి మార్కులు వస్తున్నాయి. వార్డెన్స్ పనితీరు బాగుంది. ఆంధ్రప్రదేశ్లో ఆకలి మరణాలు లేకుండా, కడుపుకోత లేకుండా ఉండాలి.. విద్యార్థులు తృప్తిగా తింటేనే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు.

# ఎవరికి రాని ఇబ్బందులు భూమనకే వస్తాయి

తిరుపతి తిరుమల భద్రత రీత్యా కొండపైన ఉన్న 33 మఠాలను పోలీసులకు ఇవ్వడం లో తప్పులేదు. అలిపిరి చెక్ పాయింట్ వద్ద తనిఖీలు చేస్తారు. అలానే మఠాలలోను తనిఖీలు చేస్తున్నారని జనసేన నేత కిరణ్ రాయల్ అన్నారు. ఏ భక్తులకు రాని ఇబ్బందులు భూమన కరుణాకర్ రెడ్డికే వస్తుంటాయి. భక్తులు, విఐపి తిరిగి ప్రాంతాలలో సిసి కెమెరాలు పెట్టడం తప్పా. పబ్లిసిటీ కోసం భూమన టిటిడి పై మాట్లాడటం తప్పు. గజరాజులను దేవుడుతో పోలుస్తాం....కాని వైసిపి నేతలు కుంకీ ఏనుగులను కుంటి ఏనుగులు అన్నారు.వైసిపి నేతలు మనుషులు కాదు జంతువులు. ఏనుగులు తరిమేస్తున్నాం కాని ఈ వైసిపి దున్నపోతులు తరిమేయాలీ. పలమనేరు నుండి కుంకీ ఏనుగులు చంద్రగిరి రావాలంటే కాస్తా సమయం పడుతుంది . దాడులు జరిగిన వెంటనే ఏనుగులు వెంటనే ఎలా వస్తాయి...ఏనుగులు హెలికాప్టర్, విమానం లో వస్తాయా అని ప్రశ్నించారు. గజరాజు ఒకచోటా నుండి మరోచోట కు వెళ్ళాలీ అంటే కోన్ని పద్ధతులు ఉన్నాయి. అలా ఏనుగులను తరలించే వాహనాలు ఉంటే వైసిపి నేతల చెప్పాలీ. వైసిపి నేతలు బుర్రలేదు. అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.

# ఆపరేషన్ లోటస్ స్టార్ట్...

మహబూబ్ నగర్, ఆగస్టు 6, (

పాలమూరు పాలిటిక్స్ ఒక్కసారిగా హీటెక్కాయి. జనరల్ ఎలక్షన్స్‌కు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ అయ్యింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పొలిటికల్‌గా పట్టు సాధించేందుకు కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఇప్పటికే బీఆర్ఎస్‌లో రెండు వికెట్లు పడగా మరికొంత మంది లైన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అంతగా కలిసి రాకపోయినా..పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫర్ఫామెన్స్ చూపించింది.మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ విజయం సాధించగా..నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేసిన పోతుగంటి భరత్ కూడా గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారు. ఇలా ఉమ్మడి పాలమూరులో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉండటంతో అక్కడి నుంచే ఆపరేషన్ లోటస్‌ను స్టార్ట్ చేసిందట బీజేపీ. అయితే బీఆర్ఎస్‌లో ఉన్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునే స్కెచ్ వేస్తున్నారు కమలం లీడర్లు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకోవాలని చూస్తోంది. ఉమ్మడి పాలమూరుకు సంబంధించి ఆపరేషన్ ఆకర్ష్ బాధ్యతను మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు అప్పగించారట. పాలమూరులో సీనియర్ నేత కావడం..పార్టీలకు అతీతంగా మంచి సత్సంబంధాలు ఉండటంతో చేరికలపై డీకే అరుణ ఫోకస్ పెట్టారట.ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్‌పై మొదట ఫోకస్ పెట్టారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కమలం పార్టీ నేతలతో జరిపిన చర్చలు సక్సెస్ కావడంతో బీజేపీ గూటికి చేరేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 9న రాఖీ పౌర్ణమి మంచి రోజు కావడంతో కాషాయ కండువా కప్పుకోవాలని గువ్వల డిసైడ్ అయ్యారు. ఇక అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కూడా బీజేపీ గూటికి చేరుతున్నారు.ఈ ఇద్దరు నేతల చేరికతో పాలమూరులో ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది కమలం పార్టీ. వీరితో పాటు మరికొంత మంది నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మర్రిజనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో బీజేపీ నేతలు టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే జైపాల్ యాదవ్, మర్రి జనార్ధన్‌రెడ్డి మాత్రం పార్టీ మారే ప్రసక్తే లేదని చెప్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.మహబూబ్‌నగర్ పార్లమెంట్‌పై కూడా బీజేపీ ఫోకస్ పెట్టిందట. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ సెగ్మెంట్ కొడంగల్ ఇదే పార్లమెంట్ పరిధిలో ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో హోరాహోరీగా సాగిన పోరులో డీకే అరుణ బీజేపీ ఎంపీగా గెలిచారు. అయితే మహబూబ్‌నగర్ ఎంపీ పరిధిలోనూ..కొందరు బీఆర్ఎస్ నేతలతో కమలనాథులు సంప్రదింపులు స్టార్ట్ చేశారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మొదటగా తమవైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారట.ఆ తర్వాత మిగతా నియోజకవర్గాలపై కూడా ఫోకస్ పెట్టేలా ప్రణాళికలు రచిస్తోందట కమలం పార్టీ. దక్షిణ తెలంగాణలో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉన్న పాలమూరులో పట్టు సాధించేందుకు బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని చెప్పుకునే ప్లాన్‌లో ఉందట కాషాయ దళం. నడిగడ్డ సెంట్రిక్‌గా కమలనాథులు వేస్తున్న స్కెచ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# చెట్లకు ప్రాణం పోసి..

కరీంనగర్, ఆగస్టు 6,

మన ఊళ్ళల్లో ఎన్నో చెట్లను మనం పుట్టినప్పటి నుండి చూస్తుంటాం. వాటి నీడ కింద ఆడుకుని ఉంటాం. వాటి చుట్టూ ఎన్నో మధురస్మృతులు కూడా ఉంటాయి. అలాంటి చెట్లను నరికేస్తున్నారంటే మనకూ బాధ అవుతూ ఉంటుంది. అలాంటి సంఘటనను సత్తయ్య చూడలేకపోయారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని రైతుల పొలాల్లో, తోటల్లోని సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయసున్న రావి తదితర 15 చెట్లను నరికేయబోతున్నారని ఆయనకు తెలిసింది. ఆ చెట్లను రక్షించుకోవాలనుకున్నారు, ఆయిల్ పామ్ చెట్లను సాగు చేయడం అంత ఆషామాషీ కాదు. ఎన్నో సవాళ్లు ఎదురవుతూ ఉంటాయి. వాటిని అధిగమించడానికి రైతులు ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురానికి చెందిన రైతు పాషా ప్రస్తుతం అలాంటి పనే చేస్తున్నారు. ఆయన ఆయిల్‌పామ్ తోటలో చెట్లకు గానోడెర్మా తెగులు సోకింది. దీంతో వేరు, కాండం దెబ్బతింటోంది. దీంతో చెట్లను కాపాడడానికి ఆయన సెలైన్ ను ఉపయోగిస్తూ ఉన్నారు. ఆయిల్‌పామ్ చెట్టుకు రంధ్రం చేసి 200 ఎంఎల్ నీటిలో హెక్సాకోనజోల్‌ను 20 ఎంఎల్ కలిపి సెలైన్ ద్వారా కాండానికి అందిస్తున్నారు. ఈ చికిత్సతో మొక్క చనిపోకుండా సాధారణ స్థితికి తీసుకురావచ్చుటహైదరాబాద్‌లోని వటా ఫౌండేషన్ రహదారులు, భవనాల నిర్మాణాల్లో భాగంగా తొలగించే మహా వృక్షాలను ఇతర ఖాళీ స్థలాల్లో నాటి బతికిస్తున్న విషయం తెలుసుకుని వారిని సంప్రదించారు.వారి సహకారంతో ఆ చెట్లను గ్రామంలో పలు చోట్ల నాటారు. వాటిలో 14 తిరిగి ప్రాణం పోసుకోవడం విశేషం

# ఇనకుదురుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

విజయవాడ

నేరాలను నియంత్రించడం, అనుమానితులను గుర్తించడం మరియు శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా ఇనకుదురుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓగీసు పేట కాలనీ నందు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని బందరు డిఎస్పి సిహెచ్ రాజా ఆధ్వర్యంలో, పట్టణ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు.

ఈ ఆపరేషన్లో పోలీస్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని




అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కాలనీలో గల ప్రతి ఇంటింటికి వెళ్లి ఇంటిలో గల సభ్యుల వివరాలు, ఎవరైనా నూతన వ్యక్తులు కదలికలు ఉన్నవేమో అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల ఆధార్ కార్డులు, వాహనాల యొక్క పత్రాలను పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని ఇనకుదురుపేట పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ "సమాజంలో శాంతి భద్రతలు నిలబడేలా చూసే బాధ్యత పోలీసులది మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత కూడా. అనుమానాస్పద వ్యక్తుల గురించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని కోరుతున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఇనకుదురు ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ గారు, చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ, ఆర్ పేట ఇన్స్పెక్టర్ ఏసోబు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూలు బస్సు బోల్తా? విద్యార్థులకు స్వల్ప గాయాలు

ఏలూరు

ముదినేపల్లి మండలం చిగురుకోట -వడాలి రహదారిలో బుధవారం ఉదయం పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్ పంట పొలాల్లో బోల్తా పడింది. బస్సు స్టీరింగ్ రాడ్



విరిగిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సుమారు 27 మంది వరకు విద్యార్థులు బస్సులు ఉన్నట్లు సమాచారం. పలువురికి స్వల్ప గాయాలు కాగా మిగిలిన ఉన్నవారు సురక్షితంగా బయటపడ్డారు. ఘటన స్థలానికి ముదినేపల్లి పోలీసులు చేరుకొని ప్రమాదానికి గల వివరాలు సేకరిస్తున్నారు..

# అరెస్ట్ చేస్తారా...

హైదరాబాద్, ఆగస్టు 6, (

కేసీఆర్‌ను హింసించడానికే కాళేశ్వరం రిపోర్టు పేరుతో కుట్ర చేస్తున్నారని హరీష్ రావు అనుమానిస్తున్నారు. అరెస్టులు ఉండవచ్చని భయపడవద్దని కేసీఆర్ తన పార్టీ నేతలకు కూడా ధైర్యం చెబుతున్నారు. కాళేశ్వరం రిపోర్టులో ఉన్న సీరియస్ నెస్.. కేసీఆర్ పాత్ర గురించి విస్పష్టంగా చెప్పిన వైనం చూస్తే.. అసెంబ్లీలో చర్చల తర్వాత క్రిమినల్ చర్యలకు సిఫారసు చేసే అవకాశం ఉంది. అదే జరిగిదే ఏ 1గా కేసీఆర్ ఉంటారు. తప్పనిసరిగా అరెస్టు చేయక తప్పదు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఎలాంటి వ్యూహాలు సిద్ధం చేసుకుంటుందన్నదే ఇప్పుడు అసలు కీలకం.కేసీఆర్ ఉద్యమనాయకుడు. తెలంగాణ ప్రజలందర్నీ కదిలించి స్వరాష్ట్రం దిశగా అందరూ రోడ్డెక్కే పరిస్థితి కల్పించారు. తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నా కేసీఆర్ రాష్ట్రంలో దిగ్గజ నేత. అయితే ఆయనను అరెస్టు చేస్తే ప్రజల నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందన్నది మాత్రం ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసినప్పుడు సామాన్య ప్రజలు ఎవరూ పట్టించుకోలేదు. కనీసం బీఆర్ఎస్ నేతలు కూడా పట్టించుకోలేదు. మరి కేసీఆర్ ను అరెస్టు చేస్తే ఎలా స్పందిస్తారన్నది బీఆర్ఎస్ నేతలకూ అంతు చిక్కడం లేదు.రాజకీయ నేతల అరెస్టులను ప్రజలు రెండు రకాలుగా చూస్తారు. ఒకటి నిజంగా అవినీతి లేదా తప్పు చేసి జైలుకెళ్లడం, రెండు కక్ష పూరితంగా అరెస్టు చేయడం. ఏపీలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ఎలాంటి విచారణ ప్రక్రియ లేకుండా.. తప్పు ఏం చేశారో చెప్పకుండా రాత్రికి రాత్రి అరెస్టు చేశారు. ఉద్దేశపూర్వకంగా జైల్లో పెట్టారు. ఈ విషయాలను ప్రజలు నమ్మారు. అందుకే ప్రజల నుంచి రియాక్షన్ వచ్చింది. కానీ కేసీఆర్ విషయంలో రేవంత్ సర్కార్ అలా చేయడం లేదు. ఆయన కాళేశ్వరం ద్వారా తెలంగాణ ప్రజల ఆస్తుల్ని దోచుకున్నారని ప్రజల ముందు పెడుతున్నారు. విస్తృత చర్చ చేస్తున్నారు. అరెస్టులు ఖాయమన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ?కేసీఆర్ ను అరెస్టు చేసినప్పుడు అనుకున్నదేగా అని చాలా మంది సైలెంట్ అయిపోయే అవకాశం ఉంది. రియాక్షన్ కనిపించదుబీఆర్ఎస్ పార్టీకి సానుభూతి వస్తుందా లేదా అన్న విషయమే కీలకం. ఇక్కడ రాదు అని చెప్పడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు విపక్ష నేతల్ని వేధించడమే దీనికి కారణం. రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు జైళ్లలో పెట్టారో చెప్పాల్సిన పని లేదు. ఆయన కుమార్తె పెళ్లికి కూడా కొన్ని గంటల పాటే వచ్చి వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత డ్రోన్ కేసులో అరెస్టు చేసి కరుడు గట్టిన నేరస్తుల మధ్య పెట్టారని కూడా వాపోయారు. ఇక బండి సంజయ్ కు ఓ ప్రశ్నాపత్నం వాట్సాప్ ఫార్వార్డ్ ను చూపించి అరెస్టు చేశారు. ఇవన్నీ ప్రజల మైండ్ లో ఉన్నాయి. చేసిన వాటికి ప్రతిఫలంగానే జరుగుతున్నాయని ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. ఇలా అనుకుంటే కేసీఆర్ అరెస్టు బీఆర్ఎస్ ఉనికి ప్రమాదం తెచ్చి పెడుతుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.కేసీఆర్ వయసు, ఆరోగ్యం కారణంగా అరెస్టు చేయడం అనేది మంచి నిర్ణయం కాకపోవచ్చని ప్రభుత్వం భావిస్తే? అరెస్టు చేయకుండానే విచారణ చేసే అవకాశం ఉంది. అదే చేస్తే.. రేవంత్ రెడ్డి మంచితనంపైనే ప్రజల్లో ఎక్కువ చర్చ జరుగుతుంది.

# రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్..

హైదరాబాద్, ఆగస్టు 6,

రైల్వే.. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ. రోడ్డు మార్గాలు ఉన్నా.. దూరప్రాంత ప్రాయాణాలకు ఎక్కువ మంది ఉపయోగించే రవాణా సాధనం రైలు. పేద, మధ్యతరగతిలోపాటు సంపన్నులు కూడా రైలు ప్రయాణాన్ని సౌకర్యంగా భావిస్తారు. భారత రైల్వే ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఇప్పటికీ రద్దీకి తగినట్లుగా రైలు సౌకర్యాలు అందుబాటులో లేవు. ఏటా వేలాది మంది ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గడిచిన మూడేళ్లలో 1.09 కోట్ల టికెట్లు రద్దయ్యాయి. దీంతో రైల్వే భారీగా ఆదాయం కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం రైలు టికెట్ కన్‌ఫామ్ కాకపోవడమే. కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకం వైపు పెరిగిన ఆసక్తి రైలు ప్రయాణ డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. అయితే, వెయిటింగ్ లిస్ట్ సమస్య, టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సి వస్తోంది. ఇంత పెద్ద ఎత్తున టికెట్లు రద్దయ్యాయంటే.. దేశంలో రైళ్ల డిమాండ్ ఏమేరకు ఉందో అర్థమవుతుంది.కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలు ప్రకృతి పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. విమాన టికెట్ల ధరలు గణనీయంగా పెరగడంతో రైలు ప్రయాణం సరసమైన ఎంపికగా మారింది. అయితే, సికింద్రాబాద్, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన మార్గాల్లో రైళ్ల సంఖ్య డిమాండ్‌ను తట్టుకోలేకపోతోంది. పండగలు, వేసవి సెలవుల సమయంలో సగటున 400?500 సీట్ల వెయిటింగ్ లిస్ట్ సాధారణమైంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేదా టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వేలో 1.09



కోటి టికెట్లు రద్దయ్యాయి, సగటున ఏటా 36.3 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణానికి దూరమయ్యారు. ఇందులో 66% (72.13 లక్షలు) స్లీపర్ క్లాస్ టికెట్లు, చైర్‌కార్‌లో 1.15 లక్షలు, సెకండ్ సిటింగ్‌లో 4 లక్షల మంది ఉన్నారు. ఈ రద్దులు టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల సంభవిస్తున్నాయి.వందేభారత్, రాజధాని, దురంతో, శతాబ్ది వంటి వేగవంత రైళ్లు ధర ఎక్కువైనప్పటికీ, వేగం, సౌకర్యం కారణంగా డిమాండ్‌లో ఉన్నాయి. సికింద్రాబాద్?విశాఖపట్నం మార్గంలో రెండు వందేభారత్ రైళు ఉన్నప్పటికీ, టికెట్లు త్వరగా అయిపోతున్నాయి. ఈ రైళ్లు పూర్తిగా ఏసీ బోగీలతో నడుస్తున్నప్పటికీ, సామాన్య ప్రయాణికులకు స్లీపర్, సెకండ్ సిటింగ్ వంటి సరసమైన ఎంపికలు ఎక్కువగా అవసరమవుతున్నాయి. ఈ డిమాండ్‌ను తీర్చడానికి రైల్వే శాఖ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. టికెట్ రద్దుల వల్ల దక్షిణ మధ్య రైల్వే గత మూడేళ్లలో రూ.395.03 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ఈ నష్టం అదనపు బోగీలు లేదా రైళ్లను ఏర్పాటు చేయడం ద్వారా నివారించే అవకాశం ఉంది. రద్దు ఛార్జీల రూపంలో రైల్వే రూ.698 కోట్లు సంపాదించినప్పటికీ, ఇది దీర్ఘకాలిక ఆదాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

# నిజమైన ఫామ్ హౌస్ కథ

హైదరాబాద్, ఆగస్టు 6, (న్యూస్ పల్స్)

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కు పంపించారు. ఇన్ని రోజులపాటు తనకు అవకాశం కల్పించినందుకు కేసీఆర్ కు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలేశ్వరం, కవిత వ్యవహారం వంటి వాటితో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్న కేసీఆర్ కు బాలరాజు పంపించిన లేఖ వ్యవహారం మరో కొత్త తలనొప్పి తీసుకొచ్చింది.బాలరాజు ఉద్యమ నాయకుడిగా కొనసాగాడు. అచ్చంపేట ఎమ్మెల్యేగా గెలిచాడు. అయితే భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఫామ్ హౌస్ ఎపిసోడ్లో బాలరాజు కూడా ఉన్నారు. ఎమ్మెల్యే లు పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, రేగా కాంతారావు ను భారతీయ జనతా పార్టీలో చేర్పించాలని.. కొంతమంది వ్యక్తుల ప్రయత్నించారని.. దీనికోసం డబ్బులు కూడా ఎరవేశారని అప్పట్లో భారత రాష్ట్ర సమితి గత్తరగత్తర చేసింది. సరిగ్గా మునుగోడు ఉప ఎన్నికల ముందు ఈ ఎపిసోడ్ ను తెరపైకి తెచ్చింది. పైగా ఆ ఎమ్మెల్యేలను ప్రగతిభవన్లోనే ఉంచుకున్నారు. వారికి మీడియాతో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు. చివరికి మునుగోడు ఉప ఎన్నికల ప్రచార సమయంలో వారిని ప్రజల ముందుకు తీసుకొచ్చాడు కేసీఆర్. వారిని తెలంగాణ హీరోలుగా అభివర్ణించాడు. ఈ పాచిక మునుగోడు ఉప ఎన్నికల వరకే పనిచేసింది. ఆ తర్వాత ఈ వ్యవహారం కోల్డ్ స్టోరేజ్ లోకి వెళ్ళింది. పైగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పు పట్టింది.మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. ఈ వ్యవహారాన్ని భారత రాష్ట్ర సమితి కావాలని పక్కన పెట్టింది. 2023 ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడంతో.. అప్పటి ఫామ్హౌస్ ఎపిసోడ్ గురించి మాట్లాడే వారే కరువయ్యారు. ఇక ఫామ్ హౌస్ ఎపిసోడ్లో కీలకంగా ఉన్న గువ్వల బాలరాజు ఇప్పుడు కమలం పార్టీ కడువా కప్పుకోబోతున్నారు. పైలట్ రోహిత్ రెడ్డి కూడా కమలం పార్టీలో చేరబోతున్నారు. అయితే రేగా కాంతారావు కమలం పార్టీలో చేరుతారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. అయితే నాటి ఫామ్ హౌస్ ఎపిసోడ్లో కీలకంగా ఉన్నవారిలో ఇప్పటికే ఇద్దరు కమలం పార్టీలో చేరబోతున్నారు. ఇది ఒక రకంగా భారత రాష్ట్ర సమితికి ఇబ్బందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు కేసీఆర్ కావాలని తన వ్యక్తులను భారతీయ జనతా పార్టీలోకి పంపిస్తున్నాడనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. వీటి సంగతి ఎలా ఉన్నప్పటికీ. భారత రాష్ట్ర సమితి నుంచి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇలా కీలక నాయకులు వెళ్లిపోవడం మాత్రం ఇబ్బందికరమైన పరిణామమే.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్


పెద్దపల్లి :తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళు లర్పించా రు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారు లు స్మరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తు న్నామని తెలిపారు. తెలంగా ణ రాష్ట్ర ఉ ద్యమ సమయం లో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందిం చారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ టాగూర్

## -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్ మంథని )

భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ టాగూర్.. ఆయన వంగదేశంలో 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ టాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా రవీంద్రనాథ్ టాగూర్ జన్మించాడు. టాగూర్ గానూ, రవీంద్రుని గాను ప్రసిద్ధుడైన ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ఈయనే. రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన మునుల గురుకులాల తరహాలోనే శాంతినికేతన్‌గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్న పిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లో భోజనం చేసేవారు.



ప్రాతఃకాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శుభ్రపరచుకొని స్నానం చేయడం, ప్రార్థన చేయటం, నియమిత వేళలలో నిద్ర పోవటం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలుకుట, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం వారికి నేర్పేవారు. 1919 లో కళా భవన్ ను ఆయన స్థాపించారు. ఇక్కడ విద్యారు&థలు విభిన్న కళాలను నెర్చుకునెవారు.స్వాతంత్ర్య సాధన,జనగణమణరవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడాడు. పృథ్వీరాజు పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్బంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖపాత్ర వహించాడు. జాతీయ నిధికి విరాళాలు వసూలు చేశాడు. రవీంద్రనాథ టాగోర్ 1896 లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని ఆలపించాడు. రవీంద్రుడు వ్రాసిన ' జనగణమణ ' ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం", "జనగణమన" లపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన' దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన ను జాతీయ గీతంగా వందేమాతరం ను జాతీయ గేయంగా ప్రకటించాడు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. గీతాంజలి', గోరా, ఘరే బైరే మొదలైన రచనలన్నీ సహజత్వం ఉట్టిపడేలా సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా వాడుక భాషలో, సరళమైన శబ్దాలతో ఉండేలా, దేశభక్తిని, విశ్వమానవ సౌభ్రాతత్వం చాటేలా రెండు గీతాలను భారతదేశం(జనగణమన), బంగ్లాదేశ్ (అమార సోనార్ బంగ్ల) జాతీయ గీతాలను రచించారు. ఈయన కేవలం గీత రచయిత మాత్రమే కాదు.. నాటక రచయిత, నాటక కర్త, వక్త, వ్యాఖ్యతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందాడు. వీటితో పాటు ప్రపంచ ప్రజలందరినీ ఉత్తేజపరిచే సందేశాన్నిచ్చిన విశ్వకవి మాతృభూమి, మానవ సంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ 1941వ సంవత్సరంలో ఆగస్టు 7వ తేదీన తుదిశ్వాస విడిచారు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది. ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. రవీంద్రుని గీతాంజలిలో విస్తృతంగా జనప్రియమైన రచన, ''ఎక్కడ మనస్సు నిర్భయంగావుంటుందో,ఎక్కడమానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,ఎక్కడవిజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో,ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో,ఎక్కడా విరామమ్మైన అన్వేషణ,పరిపూర్ణత వైపు చేతులుచాస్తుందో,ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుటెడారిలో ఇంకిపోదో,తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో-ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కొంచేట్టు అనుగ్రహించు. ఇది యిప్పటికి ఎప్పటికి ఓ మహా అద్భుత కావ్యం చరిత్రలో నిలిచిపోతుంది

# జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి...

హైదరాబాద్, ఆగస్టు 6,

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అధికార కాంగ్రెస్ పార్టీలో కాక రేపుతోంది. గ్రేటర్‌లో రెండో బైపోల్‌లో గెలిచి సత్తా చాటాలనుకుంటున్న కాంగ్రెస్‌కు ఆశావహుల వడపోత కష్టంగా మారుతోందట. ఒక్క బైపోల్ టికెట్ కోసం ఏకంగా పది మంది నేతలు పోటీ పడుతుండటంతో పాటు..అందులో రెండు మూడు వర్గాలుగా విడిపోయారట టికెట్ యాస్పిరెంట్స్.సీఎం రేవంత్ వర్గంగా ఇద్దరు నేతలు రంగంలోకి దిగుతుండగా.. అధిష్టానం మనుషులుగా మరికొందరు, పలువురు సీనియర్ మంత్రుల సన్నిహితులుగా ఇంకొందరు టికెట్ ఫైట్‌లో జోరు పెంచారట. ఈ నేపథ్యంలో టికెట్ దక్కేదెవరికి? జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ రేసుగుర్రం ఎవరనేది ఉత్కంఠ రేపుతోంది.ఇప్పటికే హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మరో ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్‌లకు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. మంత్రులకు మరింత సహకారం అందించేందుకు ఒక్కొక్క మంత్రికి ముగ్గురు చొప్పున కార్పొరేషన్ ఛైర్మన్లకు బాధ్యతలు ఇచ్చింది. ఇంత సీరియస్‌గా ఫోకస్ పెట్టిన అధికార పార్టీ నుంచి టికెట్ దక్కించుకోవడానికి అనేక మంది నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు.జూబ్లీహిల్స్ లోకల్ లీడర్‌కే టికెట్ ఇస్తామన్న మంత్రి పొన్నం కామెంట్స్‌తో రచ్చ స్టార్ట్ అయింది. టికెట్ ఆశిస్తున్న ఫిరోజ్‌ఖాన్ మంత్రి పొన్నం కామెంట్స్‌ను తప్పుపట్టారు. ఏకంగా వయనాడ్, రాయ్‌బరేలీలో రాహుల్, ప్రియాంక లోకలా అంటూ ఫిరోజ్‌ఖాన్ ప్రశ్నించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే పొన్నం లోకల్ కామెంట్ కారణంగానే మరో ఇద్దరు మంత్రులకు బైపోల్ బాధ్యతలు అప్పగించినట్లు కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ బరిలో నిలిచేందుకు చాలామంది నేతలు పోటీ పడుతున్నా చివరికి నలుగురి నేతల మీదనే ప్రధానంగా ఫోకస్ నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్, నవీన్ యాదవ్‌తో పాటు సీఎంకు అత్యంత సన్నిహితులైన ఫఈమ్ ఖురేషీ, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేర్లు రేసులో వినిపిస్తున్నాయి.జూబ్లీహిల్స్ బైపోల్‌లో ఎంఐఎం మద్దతు కాంగ్రెస్‌కు కీలకంగా మారింది. దీంతో పతంగి పార్టీ పెద్దలకు నచ్చిన నేతకే హస్తం పార్టీ టికెట్ దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ అయితే ఎంఐఎం సపోర్ట్ చేయకపోవచ్చన్న చర్చ నడుస్తోంది. ఒకవేళ కాదు కూడదని కాంగ్రెస్ అజారుద్దీన్‌ను బరిలోకి దింపితే..ఎంఐఎం పోటీకి నిలిచే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది.మైనార్టీని కాకుండా ఎవరిని బరిలో దింపినా తమకు అభ్యంతరం లేదని ఎంఐఎం చెప్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ మైనార్టీని బరిలో దింపితే?అతను గెలిస్తే ఏకంగా మంత్రి అయ్యే ఛాన్స్ ఉండటంతో ఎంఐఎం కీ రోల్ ప్లే చేస్తోందనే టాక్ నడుస్తోంది. దీంతో అజారుద్దీన్ విషయంలో కాంగ్రెస్ ఆలోచనలో పడిందంటున్నారు. ఇక మరో మైనారిటీ నేత సీఎం రేవంత్‌కు సన్నిహితుడైన ఫయిమ్ ఖురేషీకి అయితే ఎంఐఎం సపోర్ట్ చేసేందుకు రెడీగా ఉందంటున్నారు. కానీ ఈ మధ్య కాలంలో ఫయిమ్ ఖురేషీపై కొన్ని ఆరోపణలు వచ్చాయి. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో..ఫయిమ్‌కు సీఎం మద్దతు ఉన్నప్పటికీ సీనియర్లు విముఖత చూపుతున్నారట.ఇక జూబ్లీహిల్స్ టికెట్ రేసులో సీఎంకు అత్యంత సన్నిహితుడైన ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రోహిన్ రెడ్డి కూడా ఎన్నికల బరిలో నిలవాలని ఉవ్విళ్లూరుతున్నారట. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు కూడా ఉండటంతో టికెట్ దక్కించుకోవాలని గట్టి కసరత్తు చేస్తున్నారు. ఇక లోకల్ చంటిగా పేరొందిన నవీన్ యాదవ్ ఉప ఎన్నికల సీటు విషయంలో గంపెడాశలు పెట్టుకున్నారు.జూబ్లీహిల్స్‌లో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలే చేస్తున్నారు. సామాజిక సమీకరణాల ప్రకారం కూడా కలిసొస్తుందని ఆశిస్తున్నారు. పార్టీ కూడా లోకల్ లీడర్లకే టికెట్ ఇవ్వాలని భావిస్తోందట. అందుకు అనుగుణంగా ఎన్నికల ఇంచార్జ్‌గా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో మైనార్టీ నేతలను మినహాయిస్తే..రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్ హైదరాబాద్ లోకల్ లీడర్లు. వీరిద్దరిలో ఎవరికి టికెట్ దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది.

## విద్యుత్ తీగలకు చుట్టుకున్న నాగుపాము.. షార్ట్ సర్క్యూట్ తో వస్త్ర దుకాణం దగ్ధం

జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 5

నాగుపాము చేసిన ఓ వస్త్ర వ్యాపారికి భారీ ఆస్తి నష్టం జరిగింది. పాము విద్యుత్ స్తంభం ఎక్కి రెండు తీగలను తాకడంతో షార్ట్ సర్క్యూట్ జరగడంతో వస్త్ర దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టేకుమట్ల మండల కేంద్రంలో శ్రీనివాస్ అనే వ్యక్తి 15 ఏళ్లుగా వస్త్ర వ్యాపారం చేస్తున్నాడు. దుకాణంపైన ఫోర్షన్‌లో తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. ఆదివారం రాత్రి దూకాణం మూసి ఇంటికి వెళ్లాడు.దుకాణం పక్కన ఉన్న విద్యుత్ స్తంభంపైకి నాగుపాము ఎక్కింది. నాగుపాము తీగలను తాకడంతో షార్ట్ సర్క్యూట్ జరగడంతో దుకాణంలో మంటలు చెలరేగాయి. స్థానికుల సహాయంతో మంటలను ఆర్పడానికి ప్రయత్నించాడు. కానీ సాధ్యం కాకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే దుకాణంలో దుస్తులు, నగదు, ఫర్నీచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. స్తంభం పైనే పాము చనిపోయింది. రూ.50 మేర ఆస్తి నష్టం జరిగినట శ్రీనివాస్ వాపోయాడు. తనని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కశ్మీర్ లో ఎయిర్ ఫీల్డ్

శ్రీనగర్, ఆగస్టు 6,

మనకు పక్కలె బల్లెంలా మారిన పాకిస్తాన్, చైనా తరచూ కవ్వింపు చర్యలతో భారత్‌ను ఇబ్బంది పెడుతున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుండగా, చైనా ఆక్రమణకు తెగబడుతోంది. తరచూ చైనా మ్యాప్‌ను మారుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని భారత్‌భూభాగాన్ని తన భూభాగంగా చూపుతోంది. ఇదే సమయంలో లద్దాఖ్, గాల్వన్ తదితర ప్రాంతాల్లో సైనిక శిబిరాలు ఏర్పాటు చేసి భారత్‌ను బెదిరిస్తోంది. ఈ తరుణంలో చైనాకు చెక్ పెట్టేందుకు భారత సైన్యం కీలక నిర్మాణం చేపట్టింది. అక్టోబర్ నాటికి పూర్తయ్యే ఈ నిర్మాణంతో చైనాపై మన కంట్రోల్ ఉండే అవకాశం ఉంది.లద్దాఖ్‌లోని న్యూమా వద్ద, చైనాతో సరిహద్దు రేఖ(ఎల్ఏసీ)కి కేవలం 35 కిలోమీటర్ల దూరంలో, 13,470 అడుగుల ఎత్తులో నిర్మితమవుతున్న ముద్ ఎయిర్‌ఫీల్డ్ భారత రక్షణ వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. అక్టోబర్ 2025 నాటికి పూర్తయ్యే ఈ ఎయిర్‌ఫీల్డ్, ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్ (ఏఎల్‌జీ)గా గుర్తింపు పొందనుంది. 2.7 కిలోమీటర్ల పొడవైన రన్‌వేతో నిర్మితమవుతున్న ఈ ఎయిర్‌ఫీల్డ్, భారత ఫైటర్ జెట్లు, హెవీ?లిఫ్ట్ ట్రాన్స్‌పోర్ట్ విమానాలు, హెలికాప్టర్‌లను నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ వ్యూహాత్మక స్థానం ఉన్నత సాంకేతికత భారత్ సరిహద్దు రక్షణను గణనీయంగా బలోపేతం చేస్తుంది.న్యూమా ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని డేమ్‌చోక్, డెప్సాంగ్, గాల్వ వంటి వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 2020లో గాల్వాన్ లోయలో చైనాతో జరిగిన ఘర్షణ తర్వాత, ఈ ప్రాంతంలో సైనిక సన్నద్ధతను పెంచేందుకు భారత్ వేగవంతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిని చేపట్టింది. డేమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన ఒప్పందాలు ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించాయి. అయినప్పటికీ, న్యూమా ఎయిర్‌ఫీల్డ్ సామీప్యత ఈ ప్రాంతాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సైనిక స్పందనను సాధ్యం చేస్తుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ ద్వారా సైనిక సామగ్రి, సిబ్బంది, లాజిస్టిక్ సపోర్ట్‌ను త్వరితగతిన సరఫరా చేయవచ్చు. ఇది చైనా దురాక్రమణలను అడ్డుకోవడంలో కీలకంగా మారుతుంది.2020 గాల్వన్ ఘర్షణ తర్వాత, భారత్ లద్దాఖ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో రోడ్లు, సొరంగాలు, వంతెనలు, ఎయిర్‌ఫీల్డ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. న్యూమా ఎయిర్‌ఫీల్డ్ ఈ వ్యూహాత్మక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన భాగం. 2021లో రూ. 214 కోట్ల బడ్జెట్‌తో ఆమోదించబడిన ఈ ప్రాజెక్ట్, కఠినమైన వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, సవాళ్లతో కూడిన భూభాగంలో నిర్మితమవుతోంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, కల్నల్ పొనుంగ్ డోమింగ్ నేతృత్వంలో ఈ ప్రాజెక్ట్ 90?95% పూర్తయింది, ఇది భారత్ యొక్క సరిహద్దు రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఎయిర్ ఫీల్డ్ సైనిక అవసరాలతోపాటు పౌర వినియోగానికి కూడా ఉపయోగపడనుంది. లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, స్థానిక సమాజాలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి ప్రయోజనాలను ఈ ఎయిర్‌ఫీల్డ్ అందిస్తుంది.న్యూమా ఎయిర్‌ఫీల్డ్ భారత్ సరిహద్దు రక్షణ వ్యూహంలో ఒక ముఖ్యమైన అడుగు. చైనా గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ఏసీ వెంట తన వైమానిక స్థావరాలను ఆధునీకరిస్తూ, జే?20 స్టెల్త్ ఫైటర్లు, డ్రోన్‌లు, ఇతర అధునాతన విమానాలను మోహరిస్తోంది. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, న్యూమా ఎయిర్‌ఫీల్డ్ భారత్‌కు వేగవంతమైన సైనిక స్పందన సామర్థ్యాన్ని అందిస్తుంది. అదే సమయంలో, ఈ ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ భారత్ యొక్క 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, రక్షణ, అభివృద్ధి రెండింటినీ సమతుల్యం చేస్తుంది

# మోడల్ టీచర్లపై ఎందుకీ వివక్ష

నిజామాబాద్, ఆగస్టు 6, (

వారు అందరిలాగా ప్రభుత్వ ఉద్యోగులే. కానీ జీతాల విషయానికొస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వారిని వేరుగా చూస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్లందరికీ ఒక విధానం.. మోడల్ స్కూల్ టీచ ర్లకు మాత్రం మరో విధానం.. అవును ఇది నిజమే. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు పడితే రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేసే టీచర్లకు మాత్రం జీతాలు ఎప్పుడు పడతాయో తెలియదు.జీతాలు తమ ఖాతాల్లో ఏ తేదీనా జమ అవుతాయనేది వారికి తెలియదు. ప్రభుత్వ ఉపాధ్యాయుల్లాగా మోడల్ స్కూల్ టీచర్లు కూడా విద్యాశాఖ కిందే పనిచేస్తున్నారు. కానీ వాళ్ల లాగా వీరికి సమయానికి వేతనాలు పడడంలేదు. జూలై నెల జీతం ఇప్పటివరకు ఇంకా అందనేలేదుప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లలో 2,800 మంది వరకు టీచర్లు పనిచేస్తున్నారు. వీరిలో ప్రిన్సిపాళ్లు, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు, ట్రైనీ గ్రాడ్యుయేట్ టీచర్లు ఉన్నారు. వీరంతా ఇతర ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయుల తరహాలో రెగ్యులర్ ఉద్యోగులే. ఈ పాఠశాలల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీ ష్ అందుతోంది.అప్పటి యూపీఏ ప్రభుత్వంలో 2013లో మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేశారు. 2013 నుంచి ఇప్పటివరకు ఇందులో పనిచేసే ఉపాధ్యాయులకు జీతాలు టైంకి అందడంలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా 10 నుంచి 15వ తేదీ వరకు జీతాలు జమవుతున్నాయి. ఒక్కో సారి 20వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. గత పన్నెండేళ్ల నుంచి ఇదే తంతు.ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలిస్తున్నామన్న సర్కారు హామీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అమలుకు నోచుకోవడంలేదు. ఈ నెలలో అసలే హాలిడేలు, పండగలు ఎక్కువగా ఉన్నాయి. ఈనెల 8న వరలక్ష్మీ వ్రతం. ఆ రోజు ఆప్షనల్ హాలిడే. 9వ తేదీన రెండో శనివారం, రాఖీ పండగ ఉంది. ఇది ఎంతో ప్రత్యేకం. ఈ రోజు ఎన్నో అవసరాలు, ఖర్చులు ఉంటాయి. ఇక ఈనెల 10న ఆదివారం. ఒకవేళ వేతనాలు ఇవ్వాల్సి వస్తే నేడు లేదా రేపు ఇవ్వాల్సి ఉంటుంది.లేదంటే ఈనెల 11 నుంచి 15లోపు తర్వాతనే. అప్పుడు కూడా కుదరకుంటే ఇక 20 వరకు వేచి చూడాల్సిందే. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న శ్రీకృష్ణాష్టమి ఉంది. ఇలా ఈనెలలో పండుగలుండటంతో కుటుంబ అవసరాల కోసం వేతనాలు వస్తాయో లేదోనని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు సరైన వేళకు రాక.. బ్యాంక్ ఈఎంఐలు చెల్లించలేక, చెక్‌బౌన్స్ అయి, సిబిల్ స్కోర్ పడిపోయి మోడల్ స్కూళ్ల టీచర్లు అవస్థలు పడుతున్నారు.ఇతర ఉపాధ్యాయులు, అధ్యాపకుల తరహాలో మేము రెగ్యులర్ ఉపాధ్యాయులమైనా ఇప్పటివరకు మాకు వేతనాలు అందలేదు. 2013 నుంచి సమయానికి వేతనాలు అందడంలేదు. ఈఎంఐలు కట్టలేక 90 శాతం మంది ఉపాధ్యాయుల సిబిల్ స్కోర్ పడిపోయింది. బ్యాంకులు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలేదు. రుణాలు ఇస్తలేరు.మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 010 పద్దు కింద తమను చేర్చి ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఇలా ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఒక్క రూపాయి కూడా మాకు ఎక్కువ రాదు. ఏపీలో మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు కింద వారికి ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నారు. మనదగ్గర కూడా మెర్జ్ చేయాలి. లేదంటే ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా సెప్టెంబర్‌లో ఉద్యమానికి సిద్ధమవుతాం.

# సమస్యల సుడిగండంలో గులాబీ దళపతి

హైదరాబాద్, ఆగస్టు 6,



ఓటమి పాలైన తర్వాత జరిగిన వరుస పరిణామాలు కేసీఆర్ కు పెద్ద తలనొప్పిగా మారాయి. ఓటమి షాక్ లో నుంచి తేరుకునే లోపే ప్రమాదవశాత్తు పడి కాలు విరగడం, తరువాత లిక్కర్ కేసులో కూతురు కవిత జైలు పాలు కావడం, కొడుకు కేటీఆర్ కార్ రేసు కేసులో, తాను, తన మేనల్లుడు హరీష్ రావు కాళేశ్వరం కేసులో విచారణ ఎదుర్కోవాల్సి రావడం ఒక వంతైతే మరోవైపు ఇంట్లో అంతకలహాలు పార్టీలో లుకలుకలు కేసీఆర్ ను కలవరపెడుతున్నాయి. ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు. పార్టీ పగ్గాలు వారసునికి అప్పగించి దర్జాగా ఫామ్ హౌస్ నుంచి రాజకీయాలు చేయవచ్చని భావించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని ఎలా అధిగమించాలి అనే దీర్ఘాలోచనలో పడిపోయారు. తాజాగా కాళేశ్వరం పై వచ్చిన ఘోష్ కమిషన్ విడుదల చేసిన రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వం ఏ విధంగా చర్యలకు ఉపక్రమిస్తుందనే విషయంలో ఎటుపాలుపోని స్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చూపిన దర్పం, ఆర్భాటం ప్రస్తుతం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తన వారిని ఏవిధంగా రక్షించుకోవాలని ఆలోచనలు చుట్టుముట్టి ఆయన్ను మరింత క్రుంగదీసేలా చేస్తున్నాయి.చంద్రబాబుతో విభేదించి తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమాన్ని ఉరక లెత్తించి, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు చేసిన ప్రయత్నాలు, వేసిన ప్రణాళికలు, ఆచరించిన వ్యూహాలు ప్రత్యర్థి పార్టీలో నాయకత్వ లేమితో, అభిప్రాయ బేధాలు రెండోసారి తిరిగి ముఖ్యమంత్రి పదవి వరించేందుకు దోహదం చేశాయి. మొదటి ఐదేళ్లు చక్కగా పాలన అందించిన సర్కార్ రెండో టర్మ్ లో ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది, అదే సమయంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఊహించని రీతిలో అనూహ్య విజయంతో ఒక్కసారిగా కుప్పకూలిన పార్టీని ఏవిధంగా కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అపర చాణక్యుడు, రాజకీయ దురంధరుడు గా పిలువబడే కేసీఆర్ ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. ఒకవైపు ఇంటిపోరు మరోవైపు పార్టీలో చెలరేగుతున్న ధిక్కారస్వరాలతో ఆయన మదన పడిపోతున్నారు ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఏర్పాటుచేసిన ఒక ఉద్యమ పార్టీని ఒంటి చేత్తో నడిపిస్తూ ముందుకు అడుగు ముందుకు వెళ్తూ ఎన్నో జయాపజయాలను మూటగట్టుకుని ఎంతోమంది గొంగళి పురుగులను కౌగిలించుకొని, రాష్ట్ర సాధన ధ్యేయంగా అన్ని పార్టీలతో దాదాపు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని 2010 డిసెంబర్ నవంబర్ 29 నుంచి నవంబర్ 29 ఏకంగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని పది రోజులపాటు రాష్ట్రంలో అన్ని వర్గాలను అన్ని పార్టీల నాయకులను ఏకం చేసి ఉద్యమాన్ని తన వైపుకు నిరంతర ఉద్యమ పోరాటంలో అలుపెరుగని నాయకునిగా పేరు పొందారు. రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థినీ ఊపిరిసల్పకుండా చేసే విద్యను ఔపోసన పట్టిన కేసీఆర్ తన్ను చుట్టుముట్టిన సమస్యలను ఎలా అధిగమిస్తారు అనే విషయమై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ కిం కర్తవ్యం20

నల్గొండ, ఆగస్టు 6,

సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా, దానిని వ్యతిరేకిస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేయడంతో వార్తలకెక్కుతున్నాడు. గతంలో రేవంత్ రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ట్వీట్ లు మాత్రమే చేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉటంకిస్తూ కోమటిరెడ్డి బ్రదర్ చేసిన ట్వీట్ మళ్లీ చర్చకు దారితీసింది. దానికి కారణాలు ఏమైనా, రేవంత్ రెడ్డిని విమర్శించేందుకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదనే కోపమే అని అంటున్నారు.గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీ లో చేరి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఆయన తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్ లో చేరిన ఆయనకు సమయం అనుకూలించలేదు. పీసీసీ పగ్గాలు రేవంత్ రెడ్డి కి అప్పగించిన తరువాత ఏకంగా అప్పటి ఇంచార్జి కి డబ్బులు ఇచ్చి ఆ పదవి కొనుక్కున్నాడని రేవంత్ పై చేసిన విమర్శ కాంగ్రెస్ పార్టీ లో కలకలం సృష్టించింది. అది మొదలు రేవంత్ రెడ్డిపై విరుచుకు పడడమే పనిగా పెట్టుకొని, ఎన్నికల వరకు రేవంత్ రెడ్డిపై విమర్శల పరంపర కొనసాగించాడు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లుగా రేవంత్ రెడ్డి ఆయన చేసిన విమర్శలను పెద్దగా లెక్కచేయలేదు. తన లక్ష్యం వైపు మాత్రమే దూసుకెళ్లాడు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత సీఎం రేసులో సైతం తాను ఉన్నట్లు రాజ గోపాల్ రెడ్డి ప్రచారం చేసుకున్నారు. అధిష్టానం కూడా తమవైపు చూస్తున్నారని కలలు కన్నాడు. కానీ అందుకు గ్రౌండ్ వర్క్ కూడా చేయని కోమటి బ్రదర్స్ ఆ పదవిని ఆశించడం. తమకు తామే మీడియా లో ప్రొజెక్ట్ చేసుకోవడం వరకే పరిమిత మయ్యారు. కానీ రేవంత్ రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిని చేసిన తరువాత ఒక్కసారిగా ఆ మాయ నుంచి బయటికి వచ్చిన కోమటి బ్రదర్స్ తమ స్థానం ఏంటో తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడ్డ రాజగోపాల్ రెడ్డి కనీసం మంత్రి పదవి కూడా సాధించలేకపోవడం, అందుకు ఏవేవో కారణాలు తనకు తానే ఊహించుకొని, అనుచర గణానికి, స్నేహితులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆయనకు నిత్యం బాకా ఊదే కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులు పదేపదే మంత్రి పదవి విషయంలో ఆయన్ను ప్రశ్నించడం, ఆయన ఏదో ఈక్వేషన్లు చెప్పి తప్పించుకోవడం పరిపాటైంది. అధిష్టానంపై విశ్వాసం అంటూనే, రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం వ్యతిరేక ప్రభావం చూపుతుందని ఆలోచించకోవడంతో ఇంకా ఆయన అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోతున్నాడని అర్థమవుతుంది.ఏదో విధంగా ప్రతిదినం వార్తల్లో ఉండాలనే అలవాటుతో ప్రతీ విషయంపై స్పందించడం కూడా ఆయనకు అవకాశాలను దూరం చేస్తున్నాయని తెలుసుకోలేకపోతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.కోమటిరెడ్డి బ్రదర్స్ ఏవిధంగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై ఎంతవరకు విశ్వాసంలో ఉన్నారు. అధినాయకత్వం విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తున్నారు అనే విషయంలో అధిష్టానం దృష్టిసారించినట్లు తెలుస్తోంది. వీటివల్ల పార్టీకి ఎంత లాభం, ఎంతవరకు నష్టం అనే విషయాలపై ఎప్పటికప్పుడు వారి కార్యకలాపాలను అధిష్టానం బేరీజు వేసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా వారు చేస్తున్న ప్రతీ కామెంట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మునుగోడు అభివృద్ధి కోసం మళ్లీ పదవి త్యాగానికైనా వెనుకాడనని, అవసరమైతే ఉప ఎన్నిక తెస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం చిమిర్యాల గ్రామంలో ఎమ్మె ల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడుతూ.. 'వేల కోట్లు దోచుకునే వాళ్లకే పెద్ద పదవులు కావాలి, నేను అందరిలాగా పైరవీలు చేసి దోచుకునే వాడిని అయితే కాదు.గత ప్రభుత్వంలో 100 మంది ఎమ్మెల్యేలను మునుగోడు ప్రజల కాళ్లకాడికి తీసుకొచ్చిన చరిత్ర నాది. పదవి కంటే నాకు మునుగోడు ప్రజలే ముఖ్యం. నాకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడి, పది సంవ త్సరాలు కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల పక్షాన ప్రశ్నించి పదవి త్యాగం చేశా. పదవుల కోసం కాళ్లు పట్టుకునే రకం కాదు. కొందరు మంత్రి పదవి రాలేద ని మాట్లాడుతున్నానని అంటున్నారు.ఒకవేళ పదవి కావాలనుకుంటే ఎల్బీనగర్ నుంచి పోటీ చేసేవాడిని. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే ఇక్కడి నుంచి పోటీ చేశా. పదవుల కోసం నేను ఎవరి ఇంటికి వెళ్లి బతిమలాడే రకం కాదు. నాకు కావాల్సింది ప్రజలు, వారి సంక్షేమమే. ప్రజలు తలదించుకునే పని ఎప్పటికీ చేయను. రాజగోపాల్‌రెడ్డి మా ఎమ్మెల్యే అని మునుగోడు ప్రజలు గర్వంగా తల ఎత్తుకునేలా వ్యవహరిస్తా' అని వ్యాఖ్యనించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గంలో లో–వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ఐదు సబ్‌స్టేషన్లు ప్రారంభించామని, మరో పది సబ్‌స్టేషన్ల కోసం ప్రపోజల్స్ పంపించామని ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉన్నదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంపైనా ఉందన్నారు. ఈ సందర్భంలో మౌనం వహించడం తప్ప గత్యంతరం లేదనే సత్యం తెలుసుకోవాలని ఆయన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు.

# ముఖ్యమంత్రి హామీలకు.. త్వరలోనే కార్య రూపం.



కడప, ఆగస్టు6 ( భారత శక్తి): జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలోని పలు కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. కలెక్టరేట్ లోనెక్ బోర్డు మీటింగ్ హాలులో.. గూడెంచెరువు గ్రామంలో కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణపై సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పి4 ఫౌండేషన్ కార్యక్రమానికి మరింత బలం చేకూరేలా.. రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తక్షణమే స్పందించించారు. కొంతమంది అర్జీదారులకు పరిష్కార నివేదికను అందివ్వగా.. మరి కొందరు బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా అందాల్సిన సహాయాన్ని సత్వరమే అందించేందుకు కార్యాచరణ మొదలెట్టారు. ఈనెల 1వ తేదీన జమ్మలమడుగులోని గూడెం చెరువు గ్రామంలో ఇంటింటికి వెళ్లి నేరుగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన సందర్భంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలువురు వారి అవసరాలను, సమస్యలను అర్జీల ద్వారా నేరుగా అందజేశారు. వ్య కుటుంబాలు కోరిన విధంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి.. జిల్లా కలెక్టర్ కు తెలపడంతో.. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆ కుటుంబ సభ్యులు చేసిన అభ్యర్థనలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పి4 పథకం కింద ఆయా బంగారు కుటుంబాలకు అందవలసిన అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాళ్లకు కావాల్సిన అవసరాలను త్వరితగతిన తీర్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమామలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహ, సీపీవో హజరతయ్య, సోషల వెల్ఫర్ డిడి సరస్వతి, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టయోటా ఇన్నోవా భారతదేశంలో 20 అద్భుతమైన సంవత్సరాలు పూర్తి, 1.2 మిలియన్ల కస్టమర్లు.

బెంగళూరు, ఆగస్టు 6(భారత శక్తి): భారతదేశంలో తన ప్రయాణంలో గర్వించదగ్గ మైలురాయిని సూచిస్తూ, టయోటా కిర్లోస్కర్ మోటార్ ఈరోజు టయోటా ఇన్నోవా యొక్క 20 అద్భుతమైన సంవత్సరాలను జరుపుకుంటుంది, ఇది లక్షలాది భారతీయ కుటుంబాలు మరియు వ్యాపారాలకు విశ్వసనీయ సహచరుడిగా ఎదిగింది. ఇన్నోవా, ఇన్నోవా క్రిస్టా మరియు ఇన్నోవా హైక్రాస్ అనే మూడు ఆఫర్లలో 12 లక్షలకు పైగా యూనిట్లు అమ్ముడయ్యాయి – ఈ బ్రాండ్ అచంచలమైన కస్టమర్ విశ్వాసం మరియు శాశ్వత విలువకు చిహ్నంగా మారింది. గత రెండు దశాబ్దాలుగా, ఇన్నోవా భారతదేశంలోని కస్టమర్ల మారుతున్న ఆకాంక్షలను ప్రతిబింబించేలా అభివృద్ధి చెందుతూనే ఉంది, అదే సమయంలో టయోటా యొక్క నాణ్యత, మన్నిక మరియు విశ్వసనీయత యొక్క ప్రధాన తత్వశాస్త్రంలో పాతుకుపోయింది.

TOYOTA

ఇది కేవలం సంఖ్యల మైలురాయి కాదు, ఇన్నోవా ద్వారా సాధ్యం చేయబడిన లెక్కలేనన్ని ప్రయాణాలు, జ్ఞాపకాలు మరియు క్షణాల వేడుక, ఇది నిజంగా కాల పరీక్షలో నిలిచింది.టయోటా ఇన్నోవా మైలురాయి గురించి మాట్లాడుతూ, టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "గత రెండు దశాబ్దాలుగా, టయోటా ఇన్నోవా కస్టమర్లతో లోతైన భావోద్వేగ బంధాన్ని ఏర్పరచుకుంది – కుటుంబాలకు నమ్మకమైన సహచరుడిగా విశ్వసనీయమైనది. సుదీర్ఘ ప్రయాణాలకు లేదా చిరస్మరణీయమైన రోడ్ ట్రిప్‌లకు, ఇన్నోవా, దాని కనెక్టివిటీకి మించి, ఉత్పత్తి బెంచ్‌మార్క్‌గా భావోద్వేగపరంగా బలంగా ఉంది – విశాలమైన ఇంటీరియర్‌లు, బలమైన నిర్మాణ నాణ్యత మరియు మృదువైన ప్రయాణాన్ని అందిస్తుంది.

20 సంవత్సరాల ఆవిష్కరణ మరియు పరిణామం యొక్క ప్రయాణం

గత 20 సంవత్సరాలుగా, టయోటా ఇన్నోవా భారతీయ ఆటోమోటివ్ పరిశ్రమలో నిరంతర ఆవిష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృత పరిణామానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలిచింది. 2005 లో ప్రారంభించబడిన ఇన్నోవా, దాని అత్యుత్తమ రైడ్ సౌకర్యం, విశాలమైన ఇంటీరియర్స్, మన్నికైన బాడీ-ఆన్-ఫ్రేమ్ నిర్మాణం మరియు మెరుగైన భద్రతతో %పీఎం% వర్గాన్ని పునర్నిర్వచించింది. 2016 లో, బ్రాండ్ ఇన్నోవా క్రిస్టాను ప్రారంభించడంతో ధైర్యంగా అడుగు ముందుకు వేసింది, ఇది సరికొత్త డిజైన్, శక్తివంతమైన ఇంజిన్, ప్రీమియం ఫీచర్లు మరియు మెరుగైన భద్రతతో యాజమాన్య అనుభవాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లింది.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి:జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి





వైఎస్సార్ కడప జిల్లా,ఆగస్టు 6(భారత శక్తి) : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ..లతో కలసి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలనీ డిఆర్ఓ ను ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, అగ్రికల్చర్ మెప్మా, ఐసిడిఎస్ పంచాయతీరాజ్, హార్టికల్చర్ , ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ ను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. 108 వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ వో ను ఆదేశించారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చి ఫాస్ట్ లో ఎన్ సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అత్యంత జాగ్రత్తగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హజ్రతయ్య, డిఆర్డీఏ, డ్వామా, మెప్మా పీడిలు రాజ్యలక్ష్మి, ఆది శేషా రెడ్డి,కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్,డిఎంహెచ్ వో నాగరాజు, అండ్ బి , పంచాయతీ రాజ్ , ఆర్టీసీ తదితర అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా జడ్పీటిసి ఉప ఎన్నికల నిర్వహణ: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ కడప జిల్లా, ఆగస్టు 6(భారత శక్తి) : పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్ నందు పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలసి జెడ్పి సీఈవో ,ఆర్వోలు, ఏఆర్వోలు నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జడ్పీటిసి ఉప ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ల మౌలిక వసతులు,మాన్ పవర్ ,ట్రైనింగ్ ప్రోగ్రామ్స్,సెక్యూరిటీ అరేంజ్మెంట్స్ ,జిల్లా చెక్ పోస్టులు,కమ్యూనికేషన్ ప్లాన్స్, పోలింగ్ అధికారులు,పోలింగ్ రూట్స్,వెహికల్ రిక్వైర్మెంట్స్,పోలీస్ ఫోర్స్ ,చెక్ లిస్ట్,మెటీరియల్,స్వస్తిక్ గుర్తులు తదితర అంశాల కార్యాచరణపై.. అధికారులకు దిశానిర్దేశం చేశారు.పోలింగ్ స్టేషన్ల వద్ద వెబ్ కాస్టింగ్,మొబైల్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ మండలాల పరిధిలోని సెన్సిటివ్, క్రిటికల్, వల్నరబిలిటీ పోలీస్ స్టేషన్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే జడ్పీటిసి ఉప ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు విధులను కేటాయించడం జరిగిందన్నారు.అన్ని పోలింగ్ స్టేషను పరిశీలించాలన్నారు.ఎంసీసీ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధాలను పక్కగా అమలు చేయాలన్నారు.బ్యాలెట్ బాక్సులు,మెటీరియల్ ట్రాన్స్పోర్ట్ పక్కగా నిర్వహించాలన్నారు.వెబ్ కాస్టింగ్ నిర్వహణ బాధ్యత గా చేయాలన్నారు.వృద్ధులకు ర్యాంప్ లు, వికలాంగులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల




విధుల్లో పాల్గొనే అధికారులకు ఆగస్టు 6 న నలుగురు రిసోర్స్ పర్సన్స్ తో ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. త్రాగునీరు,భోజన ఏర్పాట్లు పక్కగా ఏర్పాటు చేయాలన్నారు.ఉప ఎన్నికలు జరిగే మండలాల పరిధిలో ఎఫెస్టీ,ఎస్టీలు,ఫ్లైయింగ్ స్క్వార్డ్ లు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.పులివెందుల స్థానానికి సంబంధించి 12 నామినేషన్లు, ఒంటిమిట్ట స్థానానికి సంబంధించి 21 నామినేషన్లు రాగా ఆగస్టు 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ తరువాత పులివెందుల స్థానానికి సంబంధించి 11 నామినేషన్లు, ఒంటిమిట్ట స్థానానికి సంబంధించి 11 నామినేషన్లతో తుది జాబితా వెల్లడైందన్నారు ఎస్పీ మాట్లాడుతూ....జిల్లా పరిధిలో 12 చెక్ పోస్టు ,సెన్సిటివ్, క్రిటికల్, వల్నరబిలిటీ పోలీస్ స్టేషన్ల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంటింటి కాంపెయిన్ లో బాగంగా ఆర్మర్డ్ ఫోర్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నైట్ పెట్రోలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, పులివెందుల ఏఆర్ఓ కృష్ణమూర్తి, ఒంటిమిట్ట ఏఆర్ఓ సుజాతమ్మ, నోడల్ అధికారులు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకోసం ఎంతకైనా సిద్ధం..





కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 6 (భారత శక్తి):1978లో నిర్మించిన లోయర్ మానేరు డ్యామ్ ఇప్పటికీ, ఎప్పటికీ చెక్కుచెదరలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఉద్ఘాటించారు. డ్యామ్ నిర్మాణంలో భాగంగా ముంపుకు గురైన హస్నాపూర్ గ్రామస్థులకు ఇక్కడ ఇళ్లు నిర్మించుకోవాలని, అప్పటి ప్రభుత్వం ఇదే భూమిని కేటాయించారని గుర్తుచేశారు. బుధవారం బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి సప్తగిరి కాలనీలోని నోటీసులు అందుకున్న పేదల కాలనీలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కమలాకర్ సందర్శించారు.

ఈ సందర్భంగా వారితో మాట్లాడారు ఈ ప్రాంతం నుంచి ఎక్కడికి వెళ్లేది లేదని, ఇక్కడే ఉంటారని, మి కోసం ఎంతధూరమైన, ఎలాంటి పోరాటం చేయడానికి, నేను మీ వెంట ఉంటానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మకై పేదల నోట్లో మట్టికొట్టడానికి సిద్ధం అవుతున్నారని ఆరోపించారు. మానేరు డ్యామ్ 1978 లో నిర్మించినపుడు ముంపుకు గురైన వారికి ఈ ప్రాంతం ఎంపిక చేసింది అప్పటి ప్రభుత్వమని గుర్తుచేశారు.ఇప్పుడు ఏదో కేంద్రం పంపిన నోటీసును రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో ఈ పేదలకు అందజేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నోటీసులకు కరీంనగర్ భయపడదని, ఈ జిల్లా పోరాటాలకు పుట్టినిల్లని, ఎన్నో పోరాటాలు చేసుకొని సమస్యలు పరిష్కరించుకొన్నామని,

ఈ జిల్లా అందరినీ అభిమానిస్తదని, మమ్ములను తడితే మాత్రం మా ఆగ్రహానికి నిలుపుదల ఉండదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మానేరు డ్యామ్ కు ఎలాంటి అభద్రత ఏర్పడలేదని, భద్రతగానే ఉందని కావాలని నోటీసులు అందజేస్తే వారి ఏడుపు మంచిదికాదని, వెంటనే నోటీసులు వెనక్కి తీసుకోవాలని లేదంటే తీవ్రపరిణామలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి సంజయ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ వెంటనే స్పందించాలని కోరారు. ఆయన వెంట నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నాయకులు ఏవీ రమణ, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, గుగ్గిళ్ళ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా పి4 అమలు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, జూలై 6(భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, అదే కాంక్షతో జిల్లాలో కూడా అమలు చర్యలు పటిష్టం చేయాలని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో పీ4 పై వీడియో కాన్ఫరెన్సు ద్వారా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్.డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్, సంబందిత అధికారులు హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అదేశాలా మేరకు జిల్లాలో ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న పీ4 లక్ష్యాన్ని 2029 నాటికి సాకారం చేసేలా జిల్లాలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశంతో మార్గదర్శుల నుంచి అందే చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుందన్నారు. అదే స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటోందనే విషయాన్ని ఉదహరిస్తూ.. ఆ చిన్న సాయమే మార్గదర్శులకు గొప్ప స్ఫూర్తి అన్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారన్నారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే అని.. ఆ దిశగా మార్గదర్శులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలు



కామారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 06: ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ అని అన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన, తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చెలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శక నిలిచారని,ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు..






కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 6(భారత శక్తి):తెలంగాణ సిద్ధాంత కర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కరీంనగర్ నగరంలోని మదీనా చౌక్ వద్ద జయశంకర్ విగ్రహానికి మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ 37 లక్షల చెక్కుల పంపిణీ..

రూ 37 లక్షల 86వేల సీఎం రిలిఫ్ ఫ%శీ%డ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గంగుల కమలాకర్ బాధితులకు పంపిణీ చేశారు.

కరీంనగర్ నియోజకవర్గంలోని 168 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 37లక్షల 86వెయ్యిల 500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మాజీ కార్పొరేటర్లు.. తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం..




కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 6 (భారత శక్తి):కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం - వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# తెలంగాణ రాష్ట్రానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్..



రంగారెడ్డి జిల్లా,ఆగస్టు 06 (భారత శక్తి) :తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాలపట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టి ఉద్యమానికి ఊపిరి పోశారని కలెక్టర్ కొనియాడారు. స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశాడన్నారు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారని, వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని నూరిపోశారని,అయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్, బి.సి.వెల్ఫేర్ అధికారి కేషురాం, వెనుకబడిన సంఘాల నాయకులు మల్లేష్ యాదవ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి -




కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 6 (భారత శక్తి):తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని.. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా గంటలోపు ముర్రుపాలు తాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ వైద్య కళాశాల విద్యార్థులు తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణులు, తల్లులను ఉద్దేశించి మాట్లాడారు.శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ స్కానింగ్ ఎప్పుడు చేస్తారో, ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఇస్తారో అవగాహన కల్పించాలని సూచించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువుకు తప్పనిసరిగా ఏడాది పాటు పాలు ఇవ్వాలని తల్లులకు సూచించారు. మూఢనమ్మకాలకు దూరం ఉండి వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్ఎంవో నవీన, సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..




కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 6 (భారత శక్తి):హైదరాబాదులోని టీఎన్జీవో భవన్లో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం ఉద్యోగులు తీవ్ర నిరాశ, నిస్పహాయతలో ఉన్నారనీ, నెలకు 700 కోట్లు బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం తెలిపినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవనీ చెప్పారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్పై మాటలేదనీ, డిఏలు, పిఆర్సీలపై స్పందన లేదనీ, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందనీ ఆరోపించారు. ఆగస్టు 15 నాటికి పెండింగ్ బిల్లులు, హెల్త్ స్కీమ్పై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, జేఏసీ తరఫున ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.జిపిఎఫ్ లోన్లు, పదవీవిరమణ లాభాలు రాక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బిడ్డల పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు కూడా భరించలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు.ఉద్యోగుల శ్రమ ఫలితంగా వచ్చిన డబ్బులను వేరే అవసరాలకు వినియోగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ తరఫున, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్,జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు,టిజి ముప్పిడి కిరణకుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, చంద్రశేఖర్, గంగారపు రమేష్, రాజేష్ భరద్వాజ్, సుమంత్ కోటా రామస్వామి, శంకర్ పాల్గొన్నారు

# జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి..




కరీంనగర్ ప్రతినిధి,ఆగస్టు 6 (భారత శక్తి):తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), అశ్విని తానాజీ వాకాడే (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు ఫోటో పోటీలు..




ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)ఆగష్టు6:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు ఫోటో పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రకటించారు.ఇప్పటివరకు వరంగల్ లో ఫోటో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఎవరూ కాంపిటీషన్ పెట్టలేదని తమ కమిటీ చేస్తున్న ప్రయత్నాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నేటి నుంచి 11వ తేదీ వరకు పోటీల్లో పాల్గొనే ఫోటో గ్రాఫర్లు ఫోటోలు పంపించాలని కోరారు. బెస్ట్ న్యూస్ పిక్చర్, ఫీచర్ , కల్చర్ విభాగాలలో 8/12 సైజులలో ఫోటోలను పోటీల కోసం ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరు 3 ఫోటోలను పంపించవచ్చని, ఉత్తమ న్యూస్ పిక్చర్ కు ప్రథమ బహుమతి, ఉత్తమ ఫీచర్ ఫోటోకు ద్వితీయ బహుమతి, ఉత్తమ కల్చర్ ఫోటోకు తృతీయ బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి కి రూ 10,000, ద్వితీయ బహుమతి రూ 5,000, తృతీయ బహుమతి రూ 3,000 లతో పాటు షీల్డ్, సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని అన్నారు. దీంతోపాటు కన్సోలేషన్ బహుమతి కింద 1000 రూపాయల నగదు తో పాటు గా షీల్డ్ అందచేయడం జరుగుతుందని తెలిపారు. పోటీలలో పాల్గొనే ఫోటో జర్నలిస్టులకు ఫోటోలను నేరుగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపవచ్చని అన్నారు.

ఇతర వివరాలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు

1.గోకారపు శ్యాం(9000283008)

2.సంపేట సుధాకర్(9985410386)

3.పెద్దపల్లి వరప్రసాద్(9912199869)

4.వీరగోని హరీష్ (9985411670)

లను సంప్రదించవచ్చని, పోస్టు ద్వారా పంపే వారు

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్,

హౌజ్ నెంబర్ :7-1-99/%జ,

%ఫైర్ స్టేషన్ ఎదురుగా, బాలసముద్రం, హన్మకొండ,

పిన్ కోడ్ :506001.

అడ్రస్ కు పోస్ట్ చేయవచ్చిని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, సహాయకార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులను, మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 6 (భారత శక్తి):కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారులను కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా,రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు. కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి అప్పగించాలన్నారు. అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు.సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన ఐరా ట్రేడర్స్..



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో,ఆగస్టు 06 (భారత శక్తి ): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రత్యేక గుణాలు సంతరించుకుంటారని ఐరా ట్రేడర్స్ యజమాని మొహమ్మద్ ఎజాజొద్దీన్ తెలిపారు. శనివారం రోజున కరీంనగర్ పట్టణం హుసేనిపురలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ, 10వ తరగతి చదివే విద్యార్థులకు ఐరా ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష ప్యాడ్లతో పాటు,పెన్నులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఐరా ట్రేడర్స్ ఎజాజొద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తగినంత ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని ప్రశంసించారు.విద్యార్థులకు శాయశక్తుల తన సహాయ సహకారాలు మా ఐరా ట్రేడర్స్ ద్వారా ఎప్పటికీ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులు క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని, విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం పాఠశాల ఇంచార్జ్ సర్వర్ సాబ్,ఉపాద్యాయులు అఖిల్, బొమ్మకల్ మాజీ ఉప సర్పంచ్ ఇస్తియాక్ అహ్మద్, 5వ డివిజన్ కార్పొరేటర్ అజార్ సమీర్, కరీంనగర్ రూరల్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శహనావాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్ స్పెక్టర్ కి శుభాకాంక్షలు - చిలుక ఉపేందర్ రెడ్డి..



ఎల్బీనగర్, ఆగస్టు 06 (భారత శక్తి):చైతన్య పురి పోలీస్ స్టేషన్ కు సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కే. సైదులుకు శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందించి,శాలువాతో ఘనంగా సత్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం ఛైర్మెన్ కుంచారపు సురేంద్ర కుమార్ (సురేష్), పెద్దవూర సైదులు, లింగా స్వామి గౌడ్, యాదవ రెడ్డి, షేక్ నాభీ, పిసరి కృష్ణా రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, పగడాల ఎల్లన్న, ఇస్మాయిల్, విప్లవ్, సలీమ్, డాల్లి, మాచర్ల వరుణ్, గోవింద్ భువనేశ్వర్, హనుమంత్, శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిది జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి)ఆగస్టు 6:సంగారెడ్డి జిల్లా అందోల్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మల్లికార్జున స్వస్థ సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శి గా నిలిచారన్నారు.

రైతుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య జయశంకర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి వేసి నివాళులర్పించింది. తెలంగాణ అభివృద్ధిలో ఆయన కలిగించిన ప్రేరణ గుర్తు చేశారు.

## తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్..





రాజన్న సిరిసిల్ల జిల్ల, ఆగస్టు 06 (భారత శక్తి): జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప విద్యా వేత్త ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణనే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు.ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ,మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్,జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్,ఎడి మైనింగ్ క్రాంతి కుమార్ కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్..





ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ), ఆగష్టు 06:స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్మార్ట్ కిడ్జ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్యతో కలిసి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి, బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు.ప్లాస్టిక్ బ్యాగులతో పర్యావరణానికి, భూమాతకు తీవ్రంగా నష్టం కలుగుతుందని, తద్వారా ప్రజలందరికీ అనారోగ్యం కలుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ కిడ్జ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మా పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఆవిష్కరించడానికి బాధ్యతతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలని, వాడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన-డిఎస్పీ..





మణుగూరు, ఆగస్టు 06 (భారతశక్తి): సైబర్ నేరాలు, ట్రాఫిక్, మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డిఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకులతో డిఎస్పీ పలు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర సింద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డిఎస్పీ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ.. మొబైల్ ద్వారానే ఎక్కువ శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలని తెలియజేశారు. ఈ సదస్సులో మణుగూరు సిఐ నాగబాబు, ఎస్సై రంజిత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ విశ్రాంతి అధికారి డా. పి. జె. సుధాకర్ కన్నుమూత

విజయవాడ,ఆగస్టు 06(భారత శక్తి):ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ విశ్రాంతి అధికారి డా. పి. జె. సుధాకర్ ఈ రోజు మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం పెందుర్తిలో గుండెపోటుతో మరణించారు. అంత్యంత పేదరికం నుండి అతున్నంత స్థాయికి ఎదిగిన డా. సుధాకర్ భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ సమాచార సంస్థలైన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (%ళా×దీ%), ఆల్ ఇండియా రేడియో (%ూ×=%), దూరదర్శన్, యోజన వంటి సంస్థల్లో వివిధ స్థాయిలలో న్యూ ఢిల్లీ , బెంగళూరు , భోపాల్, హైదరాబాద్ , విశాఖపట్నంలలో రెండున్నర దశాబ్దాలకు పైగా ఆయన సేవలందించారు. ఆయన వృత్తిపరమైన ప్రయాణం ధైర్యం, నిష్ఠ, మౌనమైన అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆయన చివరి పోస్టింగ్ అయినా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (%ళా×దీ%), హైదరాబాద్ నుండి అడిషనల్ డైరెక్టర్ జనరల్ హోదాలో పదవీ విరమణ పొందారు . న్యాయశాస్త్రంలో డాక్టరేట్ సహా పలు డాక్టరేట్ లు , అనేక విద్యా అర్హతలను పొందిన వ్యక్తి డా. పి. జె. సుధాకర్. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (%ళా×దీ%) హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ %వావ్%. శృతి పాటిల్ , ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (%ళా×దీ%) విజయవాడ డైరెక్టర్లు సురేష్ కుమార్ , రత్నాకర్, ఇతర అధికారులు ఆయన మృతి పట్ల సంతాపం తెలియచేసారు. ఆయన భౌతిక



దేహానికి రేపు ఉదయం విశాఖపట్నంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## సురక్ష సహకారంతో విజయవంతంగా ముగిసిన కంటి పరీక్ష శిబిరం..



అబ్దుల్లాపూర్ మెట్,ఆగస్టు 06 (భారత శక్తి):అబ్దుల్లాపూర్ మెట్ మండలం జేఎన్ఎన్ యూఆర్ఎం కాలనీలో సురక్ష సేవా సంఘం ఆధ్వర్యం లో శ్రీ ధనలక్ష్మీ ఆప్టికల్ సౌజన్యంతో బుధవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఇందులో సుమారు 80 మంది వృద్ధులు పరీక్షలు నిర్వహించుకోగా అర్హులైన వారికి ఆపరేషన్ నిర్వహణ కోసం పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపిశంకర్ యాదవ్, సంఘం సభ్యులు, శ్రీ ధనలక్ష్మీ అప్టోమెట్రిస్ట్ సిబ్బంది, వృద్ధులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు..



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి)ఆగస్టు 6:సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం జయశంకర్ సేవలు మరువలేని అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిఈ రఘు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## సరూర్నగర్‌లో బీసీ కమర్షియల్ కాంప్లెక్స్ కోసం విజ్ఞప్తి..




ఎల్బీనగర్, ఆగష్టు 06 ( భారత శక్తి):సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో కొత్తపేట పాత కోర్టు ప్రాంగణంలో బీసీ కమ్యూనిటీ అభివృద్ధికి బీసీ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టాలని, గౌడ సంఘం నుంచి కందికంటి శ్రీధర్ గౌడ్, ముదిరాజ్ సంఘం నుంచి జైన్ బాబు, కుమ్మర సంఘం నుంచి మల్కాజ్గిరి కుమార్, పద్మశాలి సంఘం నుంచి పున్న భాస్కర్,క్షత్రియ సంఘం నుంచి నందకుమార్, కబీర్ దాస్,అంజన్ కుమార్, గోవర్ధన్, సుభాష్ , ప్రవీణ్, కాటం రాజు, ఎం జంగయ్య తదితరులు కలిసి సరూర్నగర్ తహసీల్దార్ వేణుగోపాల్ ను కలిసి సరూర్నగర్ హుడా కాలనీలో ఉన్న పాత కోర్టు స్థలాన్ని హెచ్ఎండిఏ నుంచి ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని, అక్కడ బీసీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని, తద్వారా బీసీ సామాజిక వర్గాలకు ఆర్థిక అభివృద్ధికి మార్గం వేయాలని వినతిపత్రం అందజేశారు..

## సబితా ఇంద్రారెడ్డి గారూ మీరు ఇది మరిచారా.?

### - గతం గుర్తుచేసిన కప్పటి పాండురంగా రెడ్డి..
### - అన్నీ మర్చిపోయి ప్రోటోకాల్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం..

బడంగ్పేట్, ఆగస్టు 6 (భారత శక్తి ):మీరు ప్రొటోకాల్ విషయంలో ఇంతగా ఆందోళన చెందుతున్నారు కదా.. మీరు 2018 లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా గెలుపొంది.. అధికారంలో ఉన్న బీ.ఆర్.ఎస్.లోకి వెళ్లి మంత్రి అయ్యారు కదా... మీరు ఇలాంటి యవ్వారాలే చేశారు కదా.. ఎన్నోసార్లు మీరు అధికారిక కార్యక్రమాలను మీ పార్టీ కార్యక్రమాల లాగా నిర్వహించిన విషయం మీరు మర్చిపోయారా... అవన్నీ మీకు గుర్తుకు రావడం లేదా..



మీర్ పేట్, జిల్లెలగూడ చెరువుల ట్రంక్ లైన్ శంఖుస్థాపన కార్యక్రమాన్ని మీరు మర్చిపోయారా? మాకైతే గుర్తుంది... ఆరోజు మీరు వ్యవహరించిన తీరు.. పార్టీ కార్యక్రమం అనేదానికంటే మీ సొంతింటి కార్యక్రమం లాగా నిర్వహించింది ఈ ప్రాంత వాసులు ఇప్పటికీ చెప్పుకుంటారు.. ఆరోజు స్టేజి మీద కూర్చున్న మీ కుమారుడు కార్తీక్ రెడ్డి ఏ హొదాలో ఉన్నాడు.. కేటీఆర్ పక్కన కూర్చున్న తీగల కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే కాదా?.. మాజీ ఎంపిపి తీగల విక్రం రెడ్డి చేత ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పించింది మీరే కదా...

అంతెందుకు.. మీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్.. ప్రభుత్వానిదే కదా.. అందులో జరిగేవన్నీ పార్టీ కార్యక్రమాలే కదా.. మీ పార్టీ వాళ్లు తప్ప ఎవరైనా అందులోకి వస్తున్నారా...

ఇవన్నీ మర్చిపోయి.. ప్రొటోకాల్ పాటించడం లేదని రగడ చేయడం ఎంతవరకు సమంజసం.. ఏమీ చేయలేక రాజకీయం చేయడం తప్ప ఇంకోటి కాదన్న విషయం గుర్తుపెట్టుకోవాలి అని హెచ్చరించారు రంగా రెడ్డి జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ కప్పటి పాండురంగా రెడ్డి..

# అస్తమించిన ప్రజా ఉద్యమ శిఖరం..





మణుగూరు,ఆగస్టు 06 (భారతశక్తి): ఐదు దశాబ్దాల పాటు జిల్లా రాజకీయాలను శాసించిన ప్రజా ఉద్యమాల నేత కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారి (70) అస్తమించారు. సూర్యపేట పట్టణంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ప్రజల పక్షాన ఏజెన్సీ ప్రాంతంలో యువకుడిగా ఎర్రజెండాను చేతపట్టిన ఆయన ప్రయాణం తుది శ్వాస వరకు అదే పార్టీలో ప్రజల మధ్యనే కొనసాగింది. పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రామ గ్రామాన పార్టీని విస్తరించడంలో ఆయన పాత్ర మరువలేనిది. నిర్బంధాలు ఎన్ని ఎదురైనా ప్రజల పక్షాన నిలిచి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేశారు. ఆయన పేదలకు అండగా నిలిచి భూ- పోరాటం చేయడంతో పాటు అనేకమందికి ఇంటి స్థలాలు ఇప్పించారు. ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో కీలక పాత్ర పోషించేవారు. ఆపదని వచ్చే వారికి అండగా నిలిచారు. నాటి బూర్గంపాడు నియోజకవర్గంతో పాటు నేటి పినపాక నియోజకవర్గంలో కూడా సర్పంచుల నుండి ఎమ్మెల్యేల వరకు గెలిపించడంలో కామ్రేడ్ అయోధ్య చక్రం తిప్పారు. నియోజకవర్గాన్ని కామ్రేడ్లకు కంచుకోటగా మలిచారు.

తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా..

ఆది నుండి నేటి వరకు ఎందరో స్వలాభాల కోసం పార్టీలు మారిన కామ్రేడ్ అయోధ్య తాను నమ్ముకున్న పార్టీ లో కొనసాగి పార్టీకే పెద్దదిక్కుగా నిలిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ ఉపాధ్యక్షులుగా, మణుగూరు జడ్పిటిసిలుగా పదవులు అలంకరించిన ఆయన ఆయా పదవులకే వన్నె తెచ్చారు. ఏడుపదుల వయస్సులో కూడా ఏజెన్సీ ప్రాంత వాసులకు బాసటగా నిలిచి అనేక పోరాటాలతో స్ఫూర్తిని నింపారు.

నీతి నిజాయితీకి కమ్యూనిస్టుల సిద్ధాంతాలకు భావాజాలమై ప్రయాణించారు. విధి వక్రించడంతో అనుకోని రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో ఏజెన్సీ ప్రజలు పెద్దదిక్కును కోల్పోయారు. ఆయన మరణ వార్త తెలియగానే ప్రజాసంఘాలు, సిపిఐ నాయకులతో పాటు పేద ప్రజానీకం కన్నీటి పర్వతమైంది.

దిగ్భ్రాంతికి లోనైన మణుగూరు..

బుధవారం ఉదయం సుమారు 6 గంటలకు సూర్యపేటలో హైదరాబాద్ వెళ్లేందుకు బయలుదేరిన కొద్దిసేపటికే స్పీడ్ బ్రేకర్ దగ్గర స్లోగా వెళ్లే లారీని ఆయన ప్రయాణిస్తున్న కారు వెనుక నుండి బలంగా ఢీ కొట్టడంతో సీపీఐ నేత అయోధ్య అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడి డ్రైవర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి సూర్యాపేట లోని అయోధ్య చారి కూతురి నివాసంలో బస చేసి,బుధవారం ఉదాయాన్నే హెల్త్ చెకప్ కోసం హైదరాబాద్ వెళ్దామని చెప్పారన్నారు. తెల్లవారుజామున సూర్యపేట పట్టణంలో బయలుదేరిన కొద్దిసేపటికే మృత్యువు ఒడికి చేరిన వార్త వినగానే మణుగూరు ప్రజానీకం దిగ్భ్రాంతికి గురయ్యారు. పట్టణంలోని వాణిజ్య వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని జోహార్ కామ్రేడ్ అంటూ నివాళులు అర్పించి మౌనం పాటించారు.

కామ్రేడ్ పార్థివ దేహంతో ర్యాలీ..

కామ్రేడ్ అయోధ్య అంతిమయాత్ర హనుమాన్ టెంపుల్ నుండి దాట్ల భవనం (సిపిఐ పార్టీ కార్యాలయం) వరకు కొనసాగింది. జోహార్ కామ్రేడ్ అయోధ్య అంటూ ఎర్ర సైనికులు నివాళులు అర్పిస్తూ.. రెడ్ సెల్యూట్ చేశారు. దేహంపై అరుణపతాకం రెపరేపలతో ఆయన పార్థివ దేహం సిపిఐ కార్యాలయానికి చేరుకోగానే మణుగూరు పట్టణంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఉద్యమ నేతకు నివాళులు అర్పించేందుకు వివిధ మండలాల, గ్రామాల నుండి యావత్ ప్రజానీకం, గిరిజన సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావడంతో మణుగూరు పట్టణం జనసంద్రంగా మారింది. అభిమాన నేత నేతను కడసారి చూసి కన్నీటి వీడ్కోలుతో ఘన నివాళులర్పించారు.

సంతాపం వ్యక్తం చేసిన ముఖ్యులు..

కామ్రేడ్ బొల్లోజు అయోధ్య మృతి పట్ల ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, సీతక్క, సిపిఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, పట్టణ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడిన అయోధ్య మరణం పేద ప్రజానీకానికి తీరనిలోటని కొనియాడారు. గురువారం ఉదయం కామ్రేడ్ అయోధ్య అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన రామానుజవరంలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరగనున్నాయి. అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున రాజకీయ పక్షాల నేతలతో పాటు సిపిఐ ప్రముఖులు హాజరుకానున్నారు. సిపిఐ పార్టీ నాయకత్వంతో పాటు పోలీసు యంత్రాంగం కూడా తగు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ఇండియా సినీ హబ్ పోర్టల్‌ని ఉపయోగించుకోవాలని రాష్ట్రాలని కోరిన కేంద్రం










న్యూ ఢిల్లీ, ఆగస్టు 6(భారత శక్తి):స్థానికంగా గ్లోబల్ ఫిల్మ్ ప్రొడక్షన్‌ని సులభతరం చేయడానికి ఇండియా సినీ హబ్ పోర్టల్‌ని ఉపయోగించుకోవాలని రాష్ట్రాలని కోరుతున్న కేంద్రం, వెనుకబడిన ప్రాంతాలలో తక్కువ ఖర్చుతో కూడిన సినిమాలను ప్రోత్సహించడానికి ఒక రోడ్‌మ్యాప్ అందజేసింది.క్రమబద్ధీకరించబడివన చలనచిత్ర అనుమతులు భారతీయ చలనచిత్ర రంగంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంచుతాయి. గ్రాస్‌రూట్ చలనచిత్ర చొరవలు మహిళలు మరియు స్థానిక సమాజాలకు సాధికారత కల్పిస్తాయని చెప్పిన సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ ప్రజా సంభాషణలో కేంద్ర-రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేయడానికి, అలాగే మీడియా మరియు వినోద రంగంలో సృజనాత్మకత ఆర్థిక వ్యవస్థని ప్రోత్సహించడానికి రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల మరియు పీఆర్ కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించిన ఐ అండ్ బి మంత్రిత్వ శాఖ పత్రికల నమోదు మరియు సమ్మతి ప్రక్రియలను సులభతరం చేయడానికి నిర్దిష్ట అధికారులకు తెలియజేయడం ద్వారా పత్రికా సేవా పోర్టల్ పూర్తి స్థాయిలో అమలు జరిగేలా చూడాలని రాష్ట్రాలకు పిలుపునిచ్చిన కేంద్రం.

ప్రాంతాలు మరియు ప్రతిభని ప్రదర్శించడానికి కార్యక్రమ అనుమతులను క్రమబద్ధీకరించడానికి మరియు వినోద మౌలిక సదుపాయాలను పెంచడానికి మరియు రేపటి సృజనాత్మక మనసులను ప్రోత్సహించడానికి ఐఎఫ్ఎఫ్ఐ మరియు వేవ్స్‌లను ఉపయోగించుకోవాలని రాష్ట్రాలని ప్రోత్సహిస్తోన్న కేంద్రం. రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల సమాచార మరియు ప్రజా సంబంధాల (ఐ అండ్ పీఆర్) కార్యదర్శులతో సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ఆగస్టు 5, 2025న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్, సమాచార మరియు ప్రసార కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు మరియు ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశంలో ప్రసంగించారు. ప్రజా సమాచార మార్పిడిలో కేంద్ర-రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేయడం, పత్రికా సేవా పోర్టల్ మరియు ఇండియా సినీ హబ్ యొక్క పూర్తి స్థాయి అమలుబీ అలాగే కార్యాచరణ నిర్ధారణబీ చలనచిత్ర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మరియు ప్రాంతాలలో భారతదేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థని ప్రోత్సహించడం సహకార అవకాశాలను అన్వేషించడాన్ని ఈ సమావేశం లక్ష్యంగా పెట్టుకుంది.

మీడియా సంస్కరణలు మరియు భారతదేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థని విస్తరించడం

ఈ సమావేశంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ మాట్లాడుతూ, ఇండియన్ సినిమా హబ్ పోర్టల్‌ని ఏకీకృత సింగిల్ విండో వ్యవస్థగా పునరుద్ధరించామని, భారతదేశం అంతటా చిత్ర నిర్మాణ అనుమతులు మరియు సేవలకు క్రమబద్ధమైన యాక్సెస్‌ని అందిస్తున్నామని అన్నారు. జిఐఎస్ ఫీచర్ మరియు సాధారణ రూపాలతో ఇది వ్యాపార సౌలభ్యానికి మద్దతు ఇస్తుంది మరియు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం యొక్క చలనచిత్ర అనుకూల విధానాలను ప్రదర్శిస్తుంది.తక్కువ ఖర్చుతో కూడిన థియేటర్ల ద్వారా మహిళలు మరియు స్థానిక సమాజాలకు సాధికారత కల్పించే అట్టడుగు స్థాయి సినిమా కార్యక్రమాలను సైతం మంత్రి ఈ సందర్భంగా హైలైట్ చేశారు. ప్రపంచ ప్రతిభని ఆకర్షించడం, భారతదేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థని పెంచడం, ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక దౌత్యాన్ని ప్రోత్సహించడం మరియు రేపటి సృజనాత్మక మనసులకు సాధికారత కల్పించడం వంటి ప్రధాన ప్రపంచ కార్యక్రమాల గురించి ఆయన నొక్కి మరీ చెప్పారు.ఇటీవల ప్రారంభమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ (ఐఐసిటి) పై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇది యానిమేషన్, గేమింగ్, సంగీతం, అలాగే ఇతర సృజనాత్మక రంగాలలో యువతకు నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోని ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను హైలైట్ చేసింది.

మీడియా పురోగతికి సహకార పాలన

ఈ కార్యక్రమంలో, సమర్థవంతమైన కమ్యూనికేషన్ మరియు మీడియా అభివృద్ధిలో కేంద్ర-రాష్ట్ర సహకారం యొక్క కీలక పాత్ర గురించి సమాచార ప్రసార కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు నొక్కి చెప్పారు. డిజిటల్ సృష్టికర్తల పెరుగుదల, స్థానిక మీడియా మరియు జిల్లా స్థాయి ఐ అండ్ పీఆర్ సెటప్‌లను శక్తివంతం చేయవలసిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. ప్రచురణ ప్రక్రియలను సులభతరం చేయడానికి అన్ని రాష్ట్రాలూ పత్రికా సేవా పోర్టల్‌తో ఏకీకృతం కావాలని ఆయన కోరారుబీ అలాగే రాష్ట్రాలలోని మీడియా విభాగాలలో వివిక్త బాధ్యతలపై గల ఆందోళనలను ఎత్తిచూపారు.సినిమా మరియు కంటెంట్ సృష్టి యొక్క ఆర్థిక సామర్థ్యాన్ని సైతం శ్రీ జాజు హైలైట్ చేశారు. మెట్రోలకు మించి విస్తరించాల్సిన అవసరం ఉందని, అలాగే స్థానిక ప్రతిభకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం గురించి చెప్పుకొచ్చారు. చిత్ర నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి మరియు సృష్టికర్తలు కంటెంట్ ద్వారా డబ్బు సంపాదించడానికి వీలుగా ఇండియా సినీ హబ్ వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగింది. వేవ్స్ సమ్మిట్‌ని ప్రపంచ ఉద్యమంగా ఆయన అభివర్ణించారు. అలాగే మీడియా పర్యావరణ వ్యవస్థలో సంభాషణ మరియు సహకారాన్ని మరింతగా పెంచడానికి గోవాలో ఐఎఫ్ఎఫ్ఐ సందర్భంగా రేడియో కాన్క్లేవ్ కోసం ప్రణాళికలను సైతం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ శ్రీ ధీరేంద్ర ఓజా, ఎంఐబితో సమాచార వ్యాప్తిలో సహాయ, సహకారాలను పెంచుకోవాలని రాష్ట్ర ఐ అండ్ పీఆర్ కార్యదర్శులను కోరారు.

ప్రధానంగా దృష్టి సారించిన అంశాలు:ప్రెస్ సేవా పోర్టల్ పై రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల సంబంధిత అధికారులను సున్నితీకరించడం మరియు ఆన్‌బోర్డింగ్ చేయడం ఈ సమావేశం యొక్క ప్రధాన దృష్టి రంగాలలో ఒకటి. ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ యాక్ట్ (%ూ్రా% యాక్ట్), 2023 కింద అభివృద్ధి చేసిన ఈ పోర్టల్, పీరియాడికల్స్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ మరియు సమ్మతి ప్రక్రియలను సులభతరం చేసే సింగిల్-విండో డిజిటల్ వేదిక.మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, పునరుద్ధరించబడిన ఇండియా సినీ హబ్ పోర్టల్‌పై ప్రాధాన్యత ఇవ్వడం, ఇది 28 జూన్ 2024న ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. ఈ పోర్టల్ ఇప్పుడు భారతదేశం అంతటా చలనచిత్ర సంబంధిత సౌకర్యాల కోసం సింగిల్-విండో వ్యవస్థగా పనిచేస్తుంది, కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక స్థాయిలలో చిత్రీకరణ అనుమతులు, ప్రోత్సాహకాలు మరియు వనరుల మ్యాపింగ్‌కు సమగ్ర యాక్సెస్‌ని అందిస్తుంది. ఏడు రాష్ట్రాలు మరియు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే పూర్తి ఏకీకరణను పూర్తి చేశాయి, ఇరవై ఒక్క రాష్ట్రాలు మరియు ఆరు కేంద్రపాలిత ప్రాంతాలు ఒక సాధారణ దరఖాస్తు పత్రం ద్వారా నమోదు చేయడం జరిగింది.ఇండియా సినీ హబ్ పోర్టల్ %+×ూ%-ఆధారిత లొకేషన్ మ్యాపింగ్, పరిశ్రమ నిపుణుల నుండి క్రౌడ్‌సోర్స్ చేయబడిన కంటెంట్ మరియు చిత్రీకరణ, చిత్రీకరణయేతర మరియు ప్రోత్సాహకాల కోసం విభిన్నమైన వర్క్‌ఫ్లోలకు మద్దతు ఇచ్చింది. ప్రపంచ చిత్రీకరణ గమ్యస్థానంగా భారతదేశం యొక్క ఆకర్షణను మెరుగుపరచడానికి అప్లికేషన్‌ల ప్రాసెసింగ్ మరియు ధృవీకరించబడిన డేటాను అందించడం గురించి ఈ సమావేశంలో చర్చించారు.తక్కువ ఖర్చుతో కూడిన సినిమా హాళ్ల ప్రమోషన్ గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా సినిమాలను నిర్మిస్తున్న దేశాలలో ఒకటి అయినప్పటికీ, సినిమా మౌలిక సదుపాయాలకు యాక్సెస్‌లో అసమానత నెలకొంది. టైర్-3 మరియు టైర్-4 పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు మరియు ఆకాంక్షాత్మక జిల్లాలకు సేవలందించేందుకు మాడ్యులర్ మరియు మొబైల్ సినిమా మోడల్‌ల అభివృద్ధిని మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది.

%+×ూ% మ్యాపింగ్ ఉపయోగించి తక్కువ స్క్రీన్ సాంద్రత గల మండలాలను ఎలా గుర్తించాలో, ఉన్న ప్రజా మౌలిక సదుపాయాలను ఎలా తిరిగి ఉపయోగించుకోవచ్చో, సింగిల్ విండో వ్యవస్థల ద్వారా లైసెన్సింగ్‌ను ఎలా క్రమబద్ధీకరించాలో, సరసమైన సినిమా మౌలిక సదుపాయాలలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి పన్ను మరియు భూ విధాన ప్రోత్సాహకాలను ఎలా అందించాలో ఈ సమావేశంలో చర్చించారు.

??

భారతదేశం యొక్క ప్రత్యక్ష వినోద ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి గురించి మరో ప్రధాన చర్చ జరిగింది. కార్యక్రమాల కోసం ఇప్పటికే ఉన్న క్రీడలు మరియు సాంస్కృతిక మౌలిక సదుపాయాలను ఉపయోగించడం, ఇండియా సినీ హబ్‌లో అనుమతి వర్క్‌ఫ్లోలను ఏకీకృతం చేయడం, నోడల్ అధికారులను నియమించడం మరియు ప్రత్యక్ష వినోద మౌలిక సదుపాయాలలో పెట్టుబడులకు విధానం మరియు ఆర్థిక మద్దతును ఏర్పాటు చేయడం గురించి ఈ సమావేశం రాష్ట్రాలతో చర్చించింది.ఈ ఉన్నత స్థాయి సంభాషణ మీడియా, కమ్యూనికేషన్ మరియు సృజనాత్మక ఆర్థిక అభివృద్ధిలో సహకారాన్ని బలోపేతం చేయడం, డిజిటల్‌గా సాధికారత పొందిన మరియు సాంస్కృతికంగా శక్తివంతమైన సమాజంగా భారతదేశం యొక్క పురోగతికి దోహదపడటమే లక్ష్యంగా పెట్టుకుంది.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు:

మణుగూరు,ఆగస్టు 06 (భారతశక్తి): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఎంపీడీఓ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ




తెలంగాణ ఉద్యమ నేతగా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసి నేత అని గుర్తు చేశారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల వీరు తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని తెలిపారు.నిధులు, నీళ్లు, నియామకాలతో తెలంగాణ నష్టపోయిందని ఉద్యమాల్లో తన గొంతుకను వినిపించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందుకే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై స్పందించను: చిరంజీవి

సోషల్‌మీడియాలో వచ్చే ట్రోల్స్‌పై తాను మాట్లాడకపోయినా తాను చేసిన




మంచి మాట్లాడుతుందని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌కు చిరంజీవి, తేజా సజ్జా ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రక్తదానం గొప్పతనాన్ని వివరించారు. ఒక జర్నలిస్ట్ మూలంగా తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చిందని ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. ఆయన రాసిన ఆర్టికల్ చదివిన తర్వాతే తనకు ఈ ఆలోచన వచ్చిందన్నారు. ఆయనను ఇప్పటివరకూ చూడలేదు కానీ, ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటానని అన్నారు.

"ఈ అద్భుతమైన కార్యక్రమానికి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు. బ్లడ్ డొనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజ సజ్జాకు కూడా థాంక్యూ. రక్తదానం అనే పేరు చెప్పగానే నేను ( గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా మీతో ఒక విషయం పంచుకోవాలని అనుకుంటున్నాను. నేను కొన్ని రోజులుగా రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నాను. ఈ మధ్య ఓ నాయకుడు నన్ను అకారణంగా మాటలు అన్నారు. ఆ తర్వాత ఆయన ఓ ప్రాంతానికి వెళ్తే.. అక్కడ ఓ మహిళ ఆయనకు ఎదురుతిరిగింది. 'చిరంజీవిని అన్నన్ని మాటలు అనాలని మీకు ఎందుకు అనిపించింది' అంటూ ఆమె భావోద్వేగానికి గురైంది. ఆ వీడియో చూసి ఆమె గురించి వివరాలు కనుక్కొన్నాను. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిపింది. ఆ మాటలు విని నా హృదయం ఉప్పొంగింది".

"సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై ఎందుకు స్పందించరు అని అందరూ అడుగుతారు. నేనెప్పుడూ స్పందించను. ఎందుకంటే నేను చేసిన మంచి కార్యక్రమాలు, నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. నా మంచితనమే మాట్లాడుతుంది. ఇది సత్యం. ఆ మహిళ మాట్లాడిన తర్వాత సదరు రాజకీయ నాయకుడు ఎక్కడా నా గురించి తప్పుగా మాట్లాడలేదు. వాళ్లకు కూడా మనసు ఉంటుంది కదా. ఆ క్షణంలో కోపంలో నన్ను తిట్టినా.. ఇంటికి వెళ్లాక వాళ్ల భార్య అయినా మరోసారి ఇలా మాట్లాడొద్దు అని చెబుతుంది" అని చెప్పారు.

"మనం మాట్లాడాల్సిన అవసరం లేదు. మనల్ని ఎవరైనా మాటలు అంటే మన మంచే సమాధానం చెబుతుంది. అందుకే నేను ఎప్పుడూ దేనికీ స్పందించను. అంత అవసరం కూడా నాకు లేదు. మంచి చేసుకుంటూ వెళ్తాను. నాలాగా మంచి చేసే నా తమ్ముళ్లకు సాయంగా ఉంటాను. ఇతర దేశాల్లో ఉన్న అభిమానులు కూడా నా మాటను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేస్తున్నారు. నా పేరును మరింత ముందుకు తీసుకువెళ్తున్నారు. వాళ్లందరికీ అభినందనలు" అని చిరంజీవి తెలిపారు.

# 'వార్ 2' అంగీకరించడానికి కారణమిదే: ఎన్టీఆర్

: 'వార్ 2' అంటూ బాలీవుడ్ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు ఎన్టీఆర్. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటించిన ఈ సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది ఈ నేపథ్యంలో ప్రముఖ మ్యాగజైన్ 'ఎస్క్వైర్ ఇండియా' తాజా ఎడిషన్ కవర్‌పేజీపై తారక్ ) ఫొటోను ముద్రించింది. ఆ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ హీరో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.




"వార్2' 2) కోసం భాషతో సంబంధం లేకుండా అందరూ కలిసి పనిచేశారు. ఉత్తరాది, దక్షిణాది టెక్నీషియన్స్ అందరూ దీనికోసం వర్క్ చేశారు. ఇకపై బాలీవుడ్, టాలీవుడ్, మాలీవుడ్ అనేవి లేవు. మనమంతా ఒక్కటే ఇండస్ట్రీ. భారతీయ చిత్ర పరిశ్రమగా గుర్తించాలి. ఇలా తీస్తే సినిమాలు హిట్ అవుతాయి అని ప్రత్యేకమైన ఫార్ములాలు ఏవీ ఉండవు. ఇదే విషయాన్ని గతంలో రాజమౌళి కూడా చెప్పారు. ఎంచుకున్న కథను ప్రేక్షకులకు నచ్చేలా చూపించాలంతే. నేను 'వార్ 2'ను ఎంచుకోవడానికి ప్రధాన కారణం దాని స్క్రిప్ట్. బలమైన కథతో ఇది రూపొందింది. హృతిక్‌తో ) కలిసి పనిచేయడం ఎంతో ఆనందాన్నిచ్చింది" అని చెప్పారు.

ఇక ఈ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ కొన్ని వ్యక్తిగత విషయాలను కూడా పంచుకున్నారు. తాను నటుడిని మాత్రమే కాదని గొప్ప చెఫ్‌నని కూడా చెప్పారు. "నా భార్య ప్రణతి కోసం, నా స్నేహితుల కోసం వంట చేయడం నాకెంతో ఇష్టం. పునుగులు బాగా వేస్తాను. అలా నేను వండే బిర్యానీ కూడా నాకు నచ్చుతుంది" అని తెలిపారు (%చీతీ ఖీఘజశీబతీఱవ ఖీశీశీం%). జీవితంలో ఏదీ ప్లాన్ చేసుకోనని అన్నారు. వచ్చిన అవకాశాలను నిజాయతీగా వినియోగించుకుంటానని తెలిపారు.

అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అద్వాణీ కథానాయిక. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్‌కు మంచి ఆదరణ లభించింది. ఇందులో హృతిక్- తారక్‌లు పోటాపోటీగా తలపడనున్నారు.

# నేను గేమింగ్ యాప్‌నే ప్రమోట్ చేశా: విజయ్ దేవరకొండ

హైదరాబాద్: తాను గేమింగ్ యాప్‌నే ప్రమోట్ చేశానని, గేమింగ్ యాప్స్‌కు, బెట్టింగ్ యాప్స్‌కు తేడా ఉందన్నారు నటుడు విజయ్ దేవరకొండ దాదాపు నాలుగున్నర గంటల పాటు ఈడీ విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. దేశంలో బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్.. ఇలా రెండు రకాలు ఉన్నాయి. నేను 23 అనే గేమింగ్ యాప్‌ని ప్రమోట్ చేశానని క్లారిటీ ఇచ్చా. బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి సంబంధం లేదు. గేమింగ్ యాప్స్ చాలా రాష్ట్రాల్లో లీగల్. గేమింగ్ యాప్స్‌కి జీఎస్టీ, టాక్స్, అనుమతులు, రిజిస్ట్రేషన్ ఉంటాయి. నా బ్యాంకు లావాదేవీల వివరాలన్నీ ఈడీకి సమర్పించా. నేను ప్రమోట్ చేసిన %ూూ%23 యాప్ తెలంగాణలో ఓపెన్



కాదు. నేను లీగల్ గేమింగ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశా. సంబంధిత కంపెనీతో నేను చేసుకున్న ఒప్పందం వివరాలూ ఈడీకి వెల్లడించా'' అని తెలిపారు.

# మంచు మనోజ్ కొత్త చిత్రం.. టైటిల్ ఇదే

: తాను ఇండస్ట్రీకి వచ్చి 21 ఏళ్లు అయిందని మంచు మనోజ్ తెలిపారు. ఇన్నేళ్లుగా తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న ప్రేక్షకులు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా తన 21వ చిత్రాన్ని ప్రకటించారు. ఇంతమంది ఆదరణను సొంతం చేసుకోగలగడం తన అదృష్టమన్నారు.

ఇక తన 21వ చిత్రం 'డేవిడ్ రెడ్డి' అనే పేరుతో తెరకెక్కనున్నట్లు మనోజ్ తెలిపారు. హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది సిద్ధం కానుంది. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో 1897 - 1922 మధ్య జరిగిన సంఘటనల ఆధారంగా రూపొందనుంది. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.



మేజర్ చంద్రకాంత్ సినిమాలో బాలనటుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు మంచు మనోజ్ (). ఆ తర్వాత 'దొంగ దొంగది' సినిమాలో హీరోగా నటించారు. చాలా విరామం తర్వాత ఇటీవల 'భైరవం'లో కనిపించారు. గజపతి వర్మగా ఆలయ భూములను, నగలను రక్షించే పాత్రలో మెప్పించారు. ఈ సినిమాతో నటుడిగా తనకు కొత్త జన్మ మొదలైందని తెలిపారు. ప్రస్తుతం 'మిరాయ్', వాట్ ది ఫిష్‌లో నటిస్తున్నారు.

# అందాల ఫైటింగ్ ఏ బాక్సాఫీస్




రివాల్వర్‌తో బాక్సాఫీస్ బరిలో యాక్షన్ హంగామా చేసేందుకు కీర్తి సురేశ్ దూసుకొస్తుంటే ఓ సామాజిక రుగ్మతపై పోరుకు అనుపమ పరమేశ్వరన్ సిద్ధమవుతోంది. భావోద్వేగాలు నిండిన ప్రేమకథను రుచి చూపిస్తానంటూ రష్మిక ఊరిస్తుంటే.. ప్రతీకార పోరాటం ఎలా ఉంటుందో చూపించేందుకు అనుష్క సమాయత్తమవుతోంది. ఇలా ఇప్పుడు స్టార్ నాయికలంతా బాక్సాఫీస్ బరిలో కాసుల వర్షం కురిపించేందుకు నాయికా ప్రాధాన్య చిత్రాలతో దూసుకొస్తున్నారు. కథానాయకులకు దీటుగా వైవిధ్యభరితమైన కథలతో వినోదాల విందు వడ్డిస్తామంటూ భరోసా ఇస్తున్నారు. మరి వీళ్లలో హిట్టు మాట వినిపించేదెవరు? బాక్సాఫీస్‌కు వసూళ్ల కళ అందించేదెవరు? అన్నది ఇప్పుడు అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది.

ఈ ఏడాది అగ్ర కథానాయకుల జోరంతా ద్వితీయార్ధంలోనే కనిపించనుంది. ఇప్పటికే పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు'తో బాక్సాఫీస్ బరిలో సందడి చేయగా.. చిరంజీవి, బాలకృష్ణ, ప్రభాస్, ఎన్టీఆర్ తదితరులంతా సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పుడు వీళ్లకు దీటుగానే థియేటర్లలో జోరు చూపించేందుకు నాయికా ప్రాధాన్య చిత్రాలతో స్టార్ నాయికలు సమాయత్తమవుతున్నారు. ఓవైపు గ్లామర్ నాయికగా కమర్షియల్ చిత్రాల్లో సందడి చేస్తూనే.. మరోవైపు నాయికా ప్రాధాన్య సినిమాలతోనూ సత్తా చాటే ప్రయత్నం చేస్తోంది అనుపమ పరమేశ్వరన్. ఇప్పుడామె నుంచి తెరపైకి రానున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా'. 'సినిమాబండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. దర్శన రాజేంద్రన్, సంగీత ముఖ్య పాత్రలు పోషించారు. ఇది ఓ సామాజిక రుగ్మతపై అల్లుకున్న ఆసక్తికర కథాంశంతో రూపొందినట్లు ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలతో అర్థమవుతోంది. మరి ఈ సినిమాతో అనుపమ బాక్సాఫీస్ బరిలో విజయాన్ని అందుకుంటుందా? లేదా? తెలియాలంటే ఆగస్టు 22వరకు వేచి చూడక తప్పదు.

'మహానటి' సినిమాతో బలమైన నాయికా ప్రాధాన్య కథలకు చిరునామాగా మారిపోయింది కీర్తి సురేశ్. కానీ, ఆ చిత్రం తర్వాత తనకు మళ్లీ అంతటి విజయమేదీ దక్కలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడామె విజయమే లక్ష్యంగా 'రివాల్వర్ రీటా'తో అలరించేందుకు సిద్ధమైంది. జె.కె.చంద్రు దర్శకత్వం వహించిన క్రైమ్ కామెడీ చిత్రమిది. ఇందులో శక్తిమంతమైన యాక్షన్ పాత్రలో సందడి చేయనుంది కీర్తి. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించిన నేపథ్యంలో దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలేర్పడ్డాయి. మరి ఈ రీటా ఆ అంచనాల్ని అందుకుంటుందా? లేదా? అన్నది ఈనెల 29న తేలనుంది.

వీళ్లూ వస్తున్నారు..

శక్తిమంతమైన నాయికా ప్రాధాన్య కథలతో సినీప్రియుల్ని అలరించడంలో ముందుంటుంది అనుష్క. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' విజయం తర్వాత ఆమె నుంచి రానున్న కొత్త చిత్రం 'ఘాటి'. 'వేదం' విజయం తర్వాత దర్శకుడు క్రిష్ – అనుష్క కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ యాక్షన్ క్రైమ్ డ్రామాలో స్వీటీ మునుపెన్నడూ చూడనంత మాస్ యాక్షన్ పాత్రలో కనువిందు చేయనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌తో సినిమాలో ఆమె పాత్ర ఎంత వైలెంట్‌గా ఉండనుందన్నది స్పష్టత ఇచ్చేసింది చిత్ర బృందం. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా సెప్టెంబరు లేదా అక్టోబరులో తెరపైకి వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ప్రస్తుతం అనుష్క నటించిన తొలి మలయాళ చిత్రం 'కథనార్ : ది వైల్డ్ సోర్సెరర్' కూడా నిర్మాణానంతర పనుల్లోనే ఉంది. మరి ఈ హారర్ థ్రిల్లర్ ఈ ఏడాదిలోనే తెరపైకి వస్తుందా? లేదా? తేలాల్సి ఉంది.

'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా', 'కుబేర'.. ఇలా వరుస విజయాలతో జోరు మీదుంది నటి రష్మిక. ఇప్పుడామె నుంచి రానున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. 'చిలసౌ' ఫేమ్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించారు. దీక్షిత్ శెట్టి ముఖ్య పాత్ర పోషించారు. ఇది బలమైన భావోద్వేగాలు నిండిన ప్రేమకథతో రూపొందిన సినిమా. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో అంచనాల్ని రెట్టింపు చేశాయి. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం ఈ సెప్టెంబరులో తెరపైకి రానున్నట్లు సమాచారం. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.


'హ్యాపీ బర్త్‌డే' అనే నాయికా ప్రాధాన్య చిత్రంతో ఇప్పటికే బాక్సాఫీస్ బరిలో అదృష్టం పరీక్షించుకుంది నటి లావణ్య త్రిపాఠి. అయితే ఆమె తొలి ప్రయత్నం ఆశించిన ఫలితాన్ని అందివ్వలేకపోయింది. ఈ నేపథ్యంలో ఇప్పుడామె రెండో ప్రయత్నంగా 'సతీ లీలావతి'తో అలరించేందుకు సిద్ధమైంది. లావణ్య టైటిల్ పాత్రలో నటించిన ఈ నాయికా ప్రాధాన్య సినిమాని తాతినేని సత్య తెరకెక్కించారు. ఇదొక రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. కొత్తగా పెళ్లైన జంట మధ్య తలెత్తిన గొడవల నేపథ్యంలో సాగనుంది. లీలావతిగా లావణ్య పాత్ర చిత్రణ కొత్తగా ఉండనున్నట్లు ఇప్పటికే విడుదలైన టీజర్‌తో స్పష్టత వచ్చింది. మరి ఈ సినిమాతో ఆమె ఓ చక్కటి విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందా? లేదా? తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం ఈ ఏడాది ద్వితీయార్ధంలోనే తెరపైకి రానుంది.

# పోలీసు అన్నల్లో మార్పు వస్తుందా..?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగష్టు 06 ( భారత శక్తి ) :

రాష్ట్రంలో పోలీసు అధికారులపై వచ్చే ఫిర్యాదులపై చర్యలు తీసుకునేందుకు ఎట్టకేలకు





పోలీసు కంప్లయింట్ అథారిటీ ఏర్పాటయింది. ఇది ఎంతో శుభదాయకం.. బీ.ఆర్.కె. భవన్ లో ఇంతకు ముందు కాళేశ్వరం కమిటీ కార్యాలయం వున్న ఛాంబర్ లో ఈ అథారిటీ ఏర్పాటైంది.. ఈ పోలీసు కంప్లయింట్ అథారిటీకి చైర్మన్ గా విశ్రాంత జడ్జి జస్టిస్ శివ శంకర్ రావు నియమితులైయ్యారు.. కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

పోలీసులపై, పోలీసు అధికారులపై వచ్చిన ఎలాంటి ఫిర్యాదునైనా ఈ సంస్థ స్వతంత్రంగా విచారిస్తుందని ఆయన తెలిపారు. అంతే కాకుండా డిఎస్పి అంతకు పైస్థాయి అధికారులపై వచ్చే ఫిర్యాదులను ఈ విభాగం స్వతంత్రంగా విచారిస్తుందని తెలియజేశారు జస్టిస్ శివశంకర్రావు. పోలీసు కంప్లయింట్ అథారిటీ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పోలీసు అధికారులపై వచ్చే ఫిర్యాదులను తమ సంస్థ



నిస్పక్షపాతంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు కంప్లయింట్ అథారిటి ఎంతో కీలకమైనదని ఆయన వెల్లడించారు. ఇటువంటి విభాగాల వల్ల ప్రజలకు ప్రభుత్వంపై, ప్రజా స్వామ్యంపై మరింత నమ్మకం కలుగుతుందని ఆయన తెలిపారు. పోలీసు అధికారులు




తప్పిదాలకు, అక్రమాలకు పాల్పడితే ప్రజలు ధైర్యంగా ముం దుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదిదారుల వివరాలను గోప్యంగా వుంచుతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు కంప్ల యింట్ అథారిటిలో సభ్యులుగా వున్న విశ్రాంత ఐజి ప్రమోద్ కుమార్, విశ్రాంత జిల్లా జడ్జి వర్నే వెంకటేశ్వర్లు, వై. అరవింద్రెడ్డి, రాంనరసింహా రెడ్డి, రాజేందర్, శాంతిభద్రతల ఎఐజి రమణకుమార్ కూడా పాల్గొన్నారు.

ఇంతవరకు బాగానే ఉంది.. పోలీసులపై ప్రజలకు ఎప్పుడో నమ్మకం పోయింది.. పోయిన ఆ నమ్మకాన్ని ఈ సంస్థ కొంచం



కొంచంగా చిగురింపజేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.. కానీ ఇప్పుడు ఏర్పాటైన సంస్థ ఎలాంటి ప్రలోభాలకు, రాజకీయ వత్తిడులకు లొంగకుండా, తర తమ బేధాలు లేకుండా, ఆశ్రిత పక్షపాతం అనేదానికి చోటులేకుండా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా పని చేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందనే భావం అందరిలో వ్యక్తం అవుతోంది. కనీసం ఇప్పటి నుంచైనా సామాన్య ప్రజానీకం పోలీస్ అంటే భయం లేకుండా జీవించే అవకాశం ఉంటుంది. అలాగే అవినీతికి పాల్పడటానికి పోలీసు వ్యవస్థ కూడా వెనుకంజ వేస్తుంది. ఎలాంటి రాగద్వేషాలు లేకుండా ప్రజల తరఫున పనిచేస్తుంది.

కొత్తగా ఏర్పాటైన పోలీస్ కంప్లయింట్ అథారిటీ అలాంటి బాధ్యతలు నిర్వర్తిస్తుందని.. ఆశిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ".. అదే విధంగా అథారిటీ చైర్మన్ విశ్రాంత జడ్జి జస్టిస్ శివ శంకర్ రావు కు అభినందనలు తెలుపుతోంది.. తమ సంస్థ కూడా అథారిటీకి సహరిస్తుందని తెలియజేస్తోంది..




# దిల్లీలో సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఆగష్టు 06 ప్రధాని మోదీ భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ ధర్నాలో సీఎం మాట్లాడారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. "బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస (ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి).. పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా?"అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.



# దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ మహాధర్నా

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కొనసాగుతోంది. తెలంగాణలో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతికి పంపిన బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ మహాధర్నా చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు ముఖేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొంటారు. ఇండియా కూటమిలో భాగంగా ఉన్న డీఎంకే, వామపక్షాలు, శివసేన యూబీటీ, ఎన్సీపీ(ఎస్పీ), ఆర్‌జేడీ, సమాజ్‌వాదీ తదితర పార్టీల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించనున్నట్లు సమాచారం.తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటాం: ఎంపీ కనిమొళిబీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటామని ఎంపీ కనిమొళి తెలిపారు.



# నిర్మలా సీతారామన్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి..

ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు మంత్రి తెలిపారు.

ముడి పామాయిల్‌పై 2018లో 44 శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 27 శాతం వరకు తగ్గిస్తూ.. వచ్చారని మంత్రి తుమ్మల వివరించారు. ఇటీవల 27.5 శాతం నుంచి 16.5 శాతానికి సుంకం తగ్గించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల తగ్గింపు ప్రభావం తెలంగాణ ఆయిల్ పామ్ రైతులపై తీవ్రంగా పడుతుందని చెప్పుకొచ్చారు.దేశంలో అత్యధికంగా తెలంగాణలో 78,870 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగవుతోందని మంత్రి తుమ్మల తెలిపారు. 56,231 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది మరో 50 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు 18,185 మంది రైతులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు.తిరిగి 44 శాతం దిగుమతి సుంకం విధించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.



## మహిళా ఎమ్మెల్యే పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటు: హరీశ్‌రావు

హైదరాబాద్: మొట్టమొదటి మహిళా హోం మంత్రి, సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు.ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు.

# బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది: రాహుల్ గాంధీ

దిల్లీ: కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు.

"కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలు"అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన మోదీ.. కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నీ ఒకేచోట

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నింటినీ ఒక చోట చేర్చే 'కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్స్'లో మొదటిదైన 'కర్తవ్య భవన్ 3' (%ఖుటీఖజఖు దీష్ట్రఖుఖుఅ% 3)ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. ఢిల్లీలోని అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఇక నుంచి ఇక్కడ నుంచే పనిచేయనున్నారు. ఈ తరహాలో 10 కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్‌లు నిర్మించేందుకు కేంద్రం సంకల్పించింది.

ఢిల్లీలో వేర్వేరు చోట్ల ఉన్న ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలను ఒకే చోటకు తీసుకురావడం ద్వారా పనిసామర్థ్యం, సమన్వయం పెరుగుతుందని కేంద్రం ఆలోచనగా ఉంది. ఇందులో భాగంగా మొదటి కర్తవ్య భవన్-3ని ప్రధాని ప్రారంభించారు. హోం శాఖ, విదేశాంగ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, డీఓపీటీ, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు ఇక్కడి నుంచి పనిచేయనున్నాయి. నార్త్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న ఈ కార్యాలయాలు కర్యవ్య భవన్‌కు తరలి రానున్నాయి. రైసిన్ హిల్‌లో రెండు బ్లాక్‌లను భారతదేశ ఇతిహాస, ఆధునిక చరిత్రను ప్రతిబింబించే మ్యూజియంగా మార్చనున్నారు.

ప్రస్తుతం పలు కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాలు పాతపడిన శాస్త్రి భవన్, క్రిషి భవన్, ఉద్యోగ్ భవన్, నిర్మాణ్ భవన్‌లలో నడుస్తున్నాయి. ఇవన్నీ 1950-1970 మధ్య నిర్మితమయ్యాయి. ఇవన్నీ నిర్మాణపరంగా కాలం చెల్లినవిగా ప్రభుత్వం భావిస్తోంది. ప్రత్యామ్నాయంగా సెంట్రల్ విస్టా రీడవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ (సీసీఎస్) కింద పది భవంతులు నిర్మించాలని కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిలో 2-3 భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. అవి వచ్చే నెలలో పూర్తయ్యే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి 10 సీసీఎస్ భవనాల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy